

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

**Voice of the leader**

సంక్షేమ పథకాలకు పుట్టినిల్లు టీడీపీ. భవిష్యత్‌లో జగన్ కంటే మూడురెట్లు అధికంగా సంక్షేమాన్ని అందించే పార్టీ తెలుగుదేశంపార్టీ. సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా జరగాలి. సంపద సృష్టితో ఆదాయం పెరిగితే, సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా కొనసాగుతాయి. దానికే ఈ సైకో ముఖ్యమంత్రి విఘాతం కలిగించాడు. మానసిక స్థితి బాగోలేని వ్యక్తులు సైకోగా మారి రాష్ట్రాన్ని ఎలా నాశనం చేస్తారో చెప్పడానికి ఇతనే పెద్ద ఉదాహరణ. - నారా చంద్రబాబునాయుడు

**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2788.2** కి.మీ.

**4-9-2023** నడిచిన దూరం: **13** కి.మీ.

# నేటి నుంచి ఐదు రోజులు ప్రజల్లోనే చంద్రబాబు

### అనంతపురం, కర్నూలు జిల్లాల పర్యటన

### వివిధ వర్గాలతో చర్చావేదికలు, సభలు, సమావేశాలు

అనంతపురం: టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మంగళవారం నుండి ఐదు రోజులపాటు జనం మధ్యే గడపనున్నారు. వివిధ వర్గాల ప్రజలతో ముఖాముఖి సమావేశాలు, చర్చా వేదికలు నిర్వహించి రాజమండ్రి మహానాడులో తాను ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలపై అవగాహన కల్పించనున్నారు. ఇటీవల పార్టీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో ప్రకటించిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచారోద్యమంలో భాగంగా ఈ నెల 1వ తేదీ నుండి 45 రోజులపాటు పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. మొత్తం కోటి ఇళ్లను సందర్శించి చంద్రబాబు తిరిగి అధికారంలోకి వస్తే ప్రజలకు జరిగే లబ్ధిని, కలిగే ప్రయోజనాలను వివరిస్తున్నారు. ఇందులో భాగంగానే ఈ నెల 5వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు అనంతపురం, ఉమ్మడి కర్నూలు జిల్లాల్లో చంద్రబాబు పర్యటించనున్నారు. అనంతపురం జిల్లాలో 5న రాయదుర్గం, 6న కళ్యాణదుర్గం, 7న గుంతకల్లు అసెంబ్లీ నియోజకవర్గాల్లో, 8, 9 తేదీల్లో ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటిస్తారు. స్థానికంగా ఏర్పాటు చేసే సభలు, సమావేశాలు, రోడ్‌షోలు, వివిధ వర్గాల వారితో చర్చా కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు.

**అనంతలో పర్యటన షెడ్యూల్ ఇలా...**

ఈ నెల 5న బళ్లారి, రాయదుర్గం నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. ఉదయం 11.15 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయం నుంచి బయలుదేరి మధ్యాహ్నం 12.15 గంటలకు కర్ణాటకలోని తోరణగల్లులో జిందాల్ విజయనగర్‌కు చేరుకుంటారు. 12.30 గంటలకు అక్కడి నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 1.30 గంటలకు బళ్లారి బాలాజీనగర్‌లో శివాలయానికి చేరుకుని 2



# అభివృద్ధి ప్రదాత ఎవరో అర్థమైందా రాజా?!

ఇది భీమవరంలోని కియా కార్ల షోరూమ్. దేశంలోనే అత్యంత దుర్భిక్ష ప్రాంతంగా పేరొందిన అనంతపురం జిల్లాకు కియా కార్ల పరిశ్రమను రప్పించి, ఉద్యోగాల పంట పండించారు దార్శనిక నేత చంద్రబాబునాయుడు. ఈ పరిశ్రమ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 50 వేల మంది యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభించాయి. 51నెలల జలగన్న పాలనలో చేసిందేమిటి? ఫ్యాక్స్ కాన్, అమర్ రాజా, జాకీ, లులూ వంటి పరిశ్రమలను పొరుగు రాష్ట్రాలకు తరిమేశాడు. ఉన్నత చదువులు చదివిన యువతకు ఉద్యోగాలివ్వడం చేతగాక చేపల దుకాణాలు, మటన్ మార్టులు పెట్టించాడు. అభివృద్ధి ప్రదాత ఎవరో, విధ్వంసకపాలనతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించింది ఎవరో అర్థమైందా రాజా...?!

- నారా లోకేష్ (యువగళం పాదయాత్ర నుండి)



వైట్‌స్పాట్ వైరస్ కంటే ప్రమాదకరం జగనోరా వైరస్! ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ ఇస్తాం 4

## కర్తవ్యం పూర్తి..!



ఇక నిద్రాణ స్థితికి విక్రమ్ ల్యాండర్

------------

ఇంతకు ముందే రోవర్ ప్రజ్ఞాన్

2



6

**కోస్తాంధ్రకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన**

ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న ఐఎండీ

లోపలి పేజీల్లో..

ప్రశ్నించే గొంతులపై దొంగ కేసులా? జగన్ ప్రభుత్వ తీరుపై వర్ల ఆగ్రహం 2

వైసీపీ దొంగల పార్టీ, ఆ పార్టీ అధ్యక్షుడే గజ దొంగ: కొల్లు 6

బాధ్యతలు అప్పగించేందుకు ఆ వర్గాలు పనికిరావా: సయ్యద్ రఫీ 7

యువగళం పాదయాత్రపై వైసీపీ గూండాల దాడి దుర్మార్గం: పాతర్ల రమేష్ 7

## నేటి నుంచి ఐదు రోజులు ప్రజల్లోనే చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. 2.15 గంటలకు బళ్లారిలోని కోర్టు రోడ్డులో ఉన్న కమ్మ మహాజన సంఘం భవనంలో ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరిస్తారు. సాయంత్రం 4 గంటలకు రోడ్డు మార్గాన అనంతపురం జిల్లా రాయదుర్గం మండలం పల్లేపల్లి గ్రామానికి చేరుకుంటారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో వేదవతి నదిపై నిర్మించిన బ్రిడ్జి వద్ద సెల్ఫీ చాలెంజ్ చేసిన అనంతరం, 4.45 గంటలకు వేరుశనగ రైతులతో చంద్రబాబు ముఖాముఖి మాట్లాడనున్నారు. సాయంత్రం 6 గంటలకు బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడనున్నారు. రాత్రికి రాయదుర్గం పట్టణం సమీపంలో ఉన్న ఓ ప్రైవేట్ కళాశాల మైదానంలో చంద్రబాబు బస చేస్తారు. ఈ నెల 6న రాయదుర్గం నియోజకవర్గంలోని కనేకల్ హైస్కూల్ విద్యార్థులతో చంద్రబాబు ముఖాముఖి నిర్వహిస్తారు. ఉరవకొండ నియోజకవర్గం పెద్దకొకుంట్ల గ్రామంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కుమారుడు విక్రమ్ సింహ వివాహ రిసెప్షన్‌కు హాజరై నూతన దంపతులను టీడీపీ చీఫ్ ఆశీర్వదిస్తారు. మధ్యాహ్నం 3:30 గంటలకు కళ్యాణదుర్గం నియోజకవర్గం ఒంటిమిద్ది గ్రామ సమీపంలో మినరల్ వాటర్ ప్లాంట్ వద్ద సెల్ఫీ చాలెంజ్ చేస్తారు.

సాయంత్రం కళ్యాణదుర్గం పట్టణంలోని వాల్మీకి సర్కిల్ నుంచి టీ సర్కిల్ వరకు రోడ్ షో నిర్వహిస్తారు. రోడ్ షో అనంతరం టీ సర్కిల్లో ఏర్పాటు చేసిన బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడనున్నారు. రాత్రికి కళ్యాణదుర్గం పట్టణం సమీపంలో ఉన్న జ్ఞాన భారతి హైస్కూల్ ఆవరణలో బస చేయనున్నారు. ఈనెల 7న ఉదయం 10 గంటలకు మహిళా ప్రగతి కోసం ప్రజా వేదిక పేరుతో సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం టెక్స్‌టైల్ కార్మికులతో ముఖాముఖి నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3:30 గంటలకు గుంతకల్లు నియోజకవర్గం పామిడి సమీపంలో టెక్స్‌టైల్ కార్మికులతో ముఖాముఖిలో పాల్గొంటారు. సాయంత్రం ఐదు గంటలకు గుత్తి పట్టణంలోని ఎమ్మెస్ ఫుట్‌బాల్ మైదానంలో రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నారు. అనంతరం చంద్రబాబు నంద్యాల జిల్లా బనగానపల్లి వెళతారు.

## సముద్రాల హనుమంతరావు మృతి బాధాకరం: అచ్చెన్నాయుడు

అమరావతి: టీడీపీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యుడు సముద్రాల హనుమంతరావు అకస్మిక మృతి పట్ల పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. సముద్రాల హనుమంతరావుమృతి తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. బ్రాహ్మణుల సంక్షేమానికి, వారి ఆర్థిక ఉన్నతికి సముద్రాల ఎంతో కృషిచేశారు. హనుమంతరావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని సోమవారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యా: బుచ్చిరాం ప్రసాద్

టీడీపీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి సభ్యుడు సముద్రాల హనుమంతరావు మృతిని జీర్ణించుకోలేకపోతున్నానని సమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చిరాం ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంచి మిత్రుడిని కోల్పోయాను. సముద్రాలతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. బ్రాహ్మణుల అభ్యున్నతి కోసం మేమిద్దరం ఎన్నో ఏళ్లుగా కలిసి పనిచేస్తున్నాను. హనుమంతరావు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నానన్నారు.

# కర్తవ్యం పూర్తి..

బెంగళూరు: నిర్దేశించిన కర్తవ్యాన్ని విజయవంతంగా పూర్తి చేసిన ల్యాండర్ విక్రమ్ ఇక నిద్రాణ స్థితిలోకి వెళ్లనుంది. మున్నటివరకు ప్రపంచంలోని ఏ దేశం అడుగుపెట్టని చంద్రుడి దక్షిణ భాగంలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) పంపించిన చంద్రయాన్-3 విజయవంతం గా దిగి చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. ఇలా జాబిల్లిపై అడుగుపెట్టిన ల్యాండర్, రోవర్‌లు... రెండు వారాల పాటు తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాయి. ఈ క్రమంలో రెండు రోజుల క్రితమే రోవర్ ప్రజ్ఞాన్ నిద్రాణ స్థితిలోకి వెళ్లగా... తాజాగా ల్యాండర్ కూడా అందుకు సిద్ధమైంది. ల్యాండర్ విక్రమ్ సోమవారం స్లీప్ మోడ్‌లోకి వెళ్లనుందని ఇస్రో ప్రకటించింది. అంతకుముందు జరిపిన హాప్ ఎక్స్‌పరిమెంట్ అనంతరం కొత్త ప్రదేశంలోనూ అందులోని పేలోడ్‌లు పనిచేసినట్లు తెలిపింది.

భారత కాలమాన ప్రకారం.. రాత్రి 8 గంటల ప్రాంతంలో విక్రమ్ ల్యాండర్ స్లీప్ మోడ్‌లోకి వెళ్లింది. అంతకుముందు జరిపిన ప్రయోగం తర్వాత... కొత్త ప్రదేశంలోనూ అందులోని రాంభా, చాస్టే, ఐఎల్ఎస్ఏ పేలోడ్‌లు పనిచేశాయి. వాటి సమాచారం భూమికి చేరింది. పేలోడ్‌లన్నీ ప్రస్తుతం స్విచ్ ఆఫ్ అయ్యాయి. ల్యాండర్ రిసీవర్లు మాత్రం ఆన్‌లోనే ఉన్నాయి. సౌరశక్తి తగ్గి బ్యాటరీ ఖాళీ అయిన తర్వాత ప్రజ్ఞాన్ పక్కనే విక్రమ్ కూడా నిద్రాణ స్థితిలోకి వెళ్లిపోతుంది. సెప్టెంబర్ 22న మళ్లీ తిరిగి అవి మేలుకుంటాయని ఆశిస్తున్నాం అని ఇస్రో వెల్లడించింది.

ఇక హాప్ ఎక్స్‌పరిమెంట్ జరిగే ముందు, ఆ తర్వాత ల్యాండర్ స్థితికి సంబంధించిన ఫొటోలనూ ఇస్రో పోస్టు చేసింది. ఇదిలా ఉంటే, చంద్రుడి దక్షిణ ధ్రువంపై పరిశోధనల కోసం జులై 14న ఇస్రో చంద్రయాన్-3ని ప్రయోగించింది. అనంతరం 40రోజులపైగా ప్రయాణం చేసిన చంద్రయాన్... ఆగస్టు 23న జాబిల్లిపై విజయవంతంగా దిగింది. అనంతరం శాస్త్రవేత్తలు నిర్దేశించిన విధంగా పనిచేసిన ల్యాండర్, రోవర్‌లు అక్కడ పరిశోధనలు చేపట్టాయి. వాటికి సంబంధించిన కీలక సమాచారాన్ని ఎప్పటికప్పుడు భూమికి చేరవేశాయి.

సోలార్ ప్యానెల్‌ల ద్వారా శక్తి పొందే విక్రమ్, ప్రజ్ఞాన్‌ల జీవితకాలం 14 రోజులే. చంద్రుడిపై సూర్యరశ్మి ఉన్నంతసేపే ఈ వ్యవస్థలన్నీ సక్రమంగా పనిచేసేలా శాస్త్రవేత్తలు వీటిని రూపొందించారు. సూర్యాస్తమయం తరువాత చంద్రుడి దక్షిణ ధ్రువంలో ఉష్ణోగ్రతలు మైనస్ 180 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతాయి. అలాంటి పరిస్థితుల్లో ల్యాండర్, రోవర్ వ్యవస్థలు మనుగడ సాగించడం సాధ్యం కాదు. 14 రోజుల తర్వాత మళ్లీ శివ్‌శక్తి పాయింట్ వద్ద సూర్యోదయం అవుతుంది. ఆ సమయంలో ల్యాండర్, రోవర్‌లపై సూర్యరశ్మి పడి, మళ్లీ అవి పనిచేసే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. అందుకే సూర్యకాంతిని అందుకునేలా రోవర్ ఫలకం దిశను మార్చారు. సెప్టెంబర్ 22న వచ్చే సూర్యోదయంతో ఒకవేళ అవి పనిచేస్తే మాత్రం అదనపు ప్రయోజనమేనని భారత శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. లేదంటే, చంద్రుడిపై మన విజయానికి చిహ్నాలుగా అవి ఎప్పటికీ అలాగే ఉండిపోతాయి.

### హాప్ ఎక్స్‌పెరిమెంట్ విజయవంతం

చంద్రయాన్-3 కొద్దిరోజుల క్రితం దక్షిణ ధ్రువం వద్ద సురక్షితంగా దిగి, చరిత్ర సృష్టించింది. తాజాగా విక్రమ్ ల్యాండర్ జాబిల్లి ఉపరితలంపై మరోసారి సురక్షితంగా దిగిందని ఇస్రో వెల్లడించింది.

చంద్రయాన్-3 మిషన్ కోసం నిర్దేశించిన లక్ష్యాలను మించి విక్రమ్ ల్యాండర్ పనితీరును ప్రదర్శించింది. అది విజయవంతంగా హాప్ ఎక్స్‌పరిమెంట్‌ను పూర్తి చేసింది. మేము ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా ల్యాండర్ తన ఇంజిన్లను మండించింది. అనుకున్న విధంగా 40సె.మీ గాల్లోకి లేచి, 30 నుంచి 40సెం.మీ దూరంలో సురక్షితంగా ల్యాండ్ అయింది. భవిష్యత్‌లో జాబిల్లి నుంచి నమూనాలను భూమి మీదకు తీసుకురావడానికి మానవ సహిత యాత్రల విషయంలో ఇది మనకు ప్రోత్సాహాన్నిస్తుంది. ఈ ల్యాండింగ్ తర్వాత కూడా అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయి అని ఇస్రో ట్వీట్ చేసింది.

# ప్రశ్నించే గొంతులపై దొంగ కేసులా?

జగన్ ప్రభుత్వ తీరుపై వర్ల ఆగ్రహం

- అవినీతిపై పోరాడితే అక్రమ అరెస్టులా?
- దండా నాగేంద్రకుమార్ ఎన్జీటీకి ఫిర్యాదు చేస్తే వంద కోట్లు ఫైన్ వేసి, ఇసుక తవ్వకాన్ని నిలిపివేశారు
- అక్రమ ఇసుక తవ్వకాలు ఆపించినందుకే తప్పుడు కేసులు

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వ పోకడలను అవలంబిస్తూ.. ప్రశ్నించే గొంతుకలను శిక్షిస్తోందని టీడీపీ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతిపై పోరాటం చేసేవారిని ఈ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేస్తోందన్నారు. దండా నాగేంద్రకుమార్ అనే వ్యక్తి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్(ఎన్జీటీ)కు ఫిర్యాదు చేస్తే ఏపీ ప్రభుత్వానికి వంద కోట్లు ఫైన్ వేసి, ఇసుక తవ్వకాన్ని ఆపించారు. అక్రమ ఇసుక తవ్వకాన్ని ఆపించినందుకు నాగేంద్రకుమార్‌పై దొంగ కేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు.

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ అవినీతిపై పోరాడే సమాజ సేవకుడు (విజిల్ బ్లోయర్) దండా నాగేంద్రకుమార్‌పై తప్పుడు కేసులు నమోదు చేశారన్నారు. దండా నాగేంద్రకుమార్ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేసినందుకు ఏపీ ప్రభుత్వానికి వంద కోట్లు ఫైన్ వేశారు, ఇసుక తవ్వకాన్ని ఆపించారు. ప్రభుత్వాన్ని ఇసుక తవ్వకం ఆపమన్నందుకు నాగేంద్రను శిక్షిస్తారా? ఇదెక్కడి న్యాయం? నాగేంద్ర కుమార్ గత నెల 29వ తేదీన ఢిల్లీలో ఉంటే, మిర్యాలగూడలో ఉండి 700 లిక్కర్ సీసాలతో పట్టుబడినట్లుగా అయనపై దొంగ కేసు నమోదు చేస్తారా? ఆయన కారులో 59 మద్యం బాటిళ్లు దొరికినట్లు దొంగ కేసు పెడతారా? నాగేంద్ర 29న ఢిల్లీ వెళ్లినట్లు విమాన టికెట్లు, హోటల్ బిల్ ఆధారాలున్నాయి, మరి అదే రోజు మిర్యాలగూడలో ఎలా ఉంటారు? పెదకూరపాడు ఎమ్మెల్యే కు అవినీతి సొమ్మంటే చాలా ఇష్టం. అవినీతి సొమ్ముకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ గండికొట్టిందనే అక్కసుతో, ఇసుక అక్రమ రవాణా ఆగిపోయిందన్న బాధతో నాగేంద్రకుమార్ పై పెదకూరపాడు ఎమ్మెల్యే కక్ష గట్టాడు. పెదకూరపాడు ఎమ్మెల్యే ప్రోద్బలంతోనే నాగేంద్రపై దొంగ కేసు పెట్టారు. రక్షించాల్సిన ప్రభుత్వం శిక్షించడానికి నడుంకడితే.. కంచే చేను మేసినట్లు కాదా? ప్రభుత్వ యంత్రాంగం మొత్తం దండా నాగేంద్రకుమార్‌పై దొంగ కేసులు పెట్టి వేధించడం ఎంతవరకు సబబు? అవినీతిని బయట పెట్టే విజిల్ బ్లోయర్స్‌కు రక్షణేది? ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సిన్సియర్ పోలీస్ ఆఫీసర్ చే పల్నాడు ఎస్పీ, అమరావతి సీఐ, ఎస్ఐ సుభానిలపై ఎంక్వైరీ చేయించాలి. దొంగ కేసులు పెట్టడం మానుకొని, నర్సరావుపేట ఎస్పీని ట్రాన్స్‌ఫర్ చేసి, దొంగ కేసు పెట్టిన సీఐ, ఎస్ఐని వెంటనే సస్పెండ్ చేయాలని వర్ల డిమాండ్ చేశారు.

అవినీతిపై పోరాటం చేస్తే ఈ ప్రభుత్వానికి నచ్చదు. అవినీతిపై పోరాటం చేసేవారిని ఎంతమందినని అరెస్టు చేయగలరు? ఇసుక తవ్వకం తప్పు, అక్రమ తవ్వకం చేయకూడదు అని చెప్పినందుకు ఓ వ్యక్తిని శిక్షించడాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలి. పల్నాడు ఎస్పీ అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నట్లు అందరికీ అర్థమైంది. అక్రమంగా ఇసుక తవ్వుతున్నారని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేసినందుకు దండా నాగేంద్రకుమార్‌ను అరెస్టుచేసి ఈ స్టేషన్ నుంచి ఆ స్టేషన్, ఆ స్టేషన్ నుంచి ఈ స్టేషన్‌కు తిప్పారు. తీసుకెళ్లొద్దని నాగేంద్రకుమార్ భార్య కారుకు అడ్డంగా పడుకుంటే ఆమెను లాగి అవతల పడేశారు. టీడీపీ తరపున డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, కమాండ్ కంట్రోల్‌కు మెసేజ్ పంపాము. ఎందుకు అతడిపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని ప్రశ్నించాం. డీజీపీతోపాటు ఎస్పీకి కూడా మెసేజ్ పంపాము. సమాధానం దొరకలేదు. చివరకు ఆయన్ను మేజిస్ట్రేట్ వద్దకు రిమాండుకు పంపారు. రిమాండ్ రిపోర్టు సరిగా లేదని మేజిస్ట్రేట్ వెనక్కి పంపారు.



ఇది ఒక దొంగ కేసులో భాగం. విజిల్ బ్లోయర్ నాగేంద్రకుమార్ వద్ద ఉన్నట్లు చూపిస్తున్న లిక్కర్, మద్యం బాటిళ్లు ఎస్ఐ తెచ్చారో, సీఐ తెచ్చారో దర్యాప్తు జరపాలని కోరుతున్నాను. ఏదైనా పోలీసు స్టేషన్ లో సీజ్ చేసిన సీసాలు తెచ్చారేమో అనే అనుమానం కలుగుతోంది. ఎమ్మెల్యే చెబితేనే దొంగ కేసు పెట్టినట్లుగా బాగా అర్థమవుతోంది. ఇసుక అక్రమ రవాణాని ఆపినందుకే ఈ శిక్ష. జగన్ చేస్తున్న ఈ నిర్వాకాలను ప్రజలు కూడా అర్థం చేసుకోవాలి. జగన్ ఏ రకంగా పరిపాలిస్తున్నారు? వారి పార్టీ ఏ రకంగా ఉంది? పోలీసు శాఖ ఏ విధంగా పనిచేస్తోంది, డీజీపీ పనితీరుని ప్రజలు గమనించాలి. పోలీసుశాఖ ఇలా చేసుకుంటూ వెళితే పోలీసు వ్యవస్థ పరువు పోతుంది. పోలీసులను ఎవరూ నమ్మరు.

న్యాయశాస్త్ర కోవిదులు, న్యాయమూర్తులు, న్యాయవ్యవస్థ, ప్రజాస్వామ్యవాదులందరూ దండా నాగేంద్ర లాంటి విజిల్ బ్లోయర్స్‌కు అండగా నిలవాలి. నాగేంద్ర కుమార్ లాంటి విజిల్ బ్లోయర్‌ని రక్షించుకోవాలి, లేకుంటే హత్యలు జరిగినా, అత్యాచారాలు జరిగినా సాక్ష్యం చెప్పడానికి ఎవరూ ముందుకు రారు. మేం అధికారంలోకి వచ్చాక సీఐ, ఎస్ఐలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. లోకేష్ ఎర్ర పుస్తకంలో సీఐ, ఎస్ఐల పేర్లు ఎక్కాయని గుర్తు పెట్టుకోవాలని వర్ల రామయ్య హెచ్చరించారు.

చైతన్యరథం



# వైట్‌స్పాట్ వైరస్ కంటే ప్రమాదకరం

# జగనోరా వైరస్!

**అక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ ఇస్తాం**
**అక్వా యూనివర్సిటీ, కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటుచేస్తాం**
**రీసెర్చి సెంటర్ ఏర్పాటు చేసి నాణ్యమైన సీడ్ అందజేస్తాం**
**నెక్ తరహాలో బోర్డు ఏర్పాటు చేసి అమ్మకాలు పెంచుతాం**
**అక్వారైతులతో ముఖాముఖిలో యువనేత నారా లోకేష్**



ఉండి: టీడీపీ అధికారంలోకి వచ్చాక ఆక్వా జోన్, నాన్ ఆక్వా జోన్ తో సంబంధం లేకుండా యూనిట్ విద్యుత్ రూ. 1. 50కే అందిస్తాం.. ఆక్వా యూనివర్సిటీ, కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటుచేస్తాం.. అధికారంలోకి వచ్చిన మొదటి 100రోజుల్లోనే నిరంతర విద్యుత్ అందిస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండి కోట్ల ఫంక్షన్ హాలులో ఆక్వారైతులతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ... రొయ్యలను నాశనం చేస్తున్న వైట్ స్పాట్ వైరస్ కంటే జగనోరా వైరస్ అత్యంత ప్రమాదకరమన్నారు. జగనోరా వైరస్ వలన ఆక్వా రంగం సంక్షోభంలో పడింది. ఆక్వాపై ఆధారపడిన 10 లక్షల మంది రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. టీడీపీ హయాంలో ఆక్వా రంగాన్ని దేశంలోనే నంబర్ 1 గా నిలబెట్టాం. విద్యుత్, ఏరియేటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర పనిముట్లు సబ్సిడీలో ఇచ్చాం. జగన్ ఇప్పుడు అన్ని రేట్లు పెంచి ఆక్వా రంగాన్ని సంక్షోభంలోకి నెట్టేసాడు. జగన్ అధికారంలోకి వచ్చాక ఫీడ్ రేటు విపరీతంగా పెరిగిపోయింది. పెట్రోల్, డీజిల్‌పై పన్నులు కారణంగా అన్ని రేట్లు పెరిగి పోయాయి. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఫీడ్ కంపెనీలతో మాట్లాడి పెట్టుబడి తగ్గించే చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ ల్యాబ్స్‌ని బలోపేతం చేసి, అవసరాన్ని బట్టి మరిన్ని ప్రభుత్వ ల్యాబ్స్ ఏర్పాటు చేస్తాం. ఆక్వా రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేసి నాణ్యమైన సీడ్ తీసుకొస్తాం. నెక్ తరహాలో ఆక్వా ఉత్పత్తులు దేశీయంగా అమ్మకాలు పెంచడానికి ఒక బోర్డు ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలు చేపడతాం. ఉభయ గోదావరి జిల్లా లో రోడ్లు ఘోరంగా ఉన్నాయి, రోడ్డు ఎక్కడ ఉందో వెతికే పరిస్థితి నెలకొంది. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉభయ గోదావరి జిల్లాల్లోని అన్నిగ్రామాలకు సీసీ రోడ్లు వేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

### సీడ్, ఫీడ్ చట్టాలతో తీరని నష్టం

జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన సీడ్, ఫీడ్ చట్టాల వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రైతు దగ్గర నుండి ఫీడ్, సీడ్ కంపెనీలు, ప్రాసెసింగ్ యూనిట్లు అందరూ జగన్ బాధితులే. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన సీడ్ అందించడం కోసం చర్యలు తీసుకుంటాం. టీడీపీ హయాంలో రైతులు, కంపెనీలతో మాట్లాడి మెరుగైన రేటు కల్పించింది. అధికారంలోకి వచ్చిన వెంటనే కంపెనీలతో మాట్లాడి గిట్టుబాటు ధర వచ్చేలా చూస్తాం. గతంలో ఏ ధరకి అయితే ట్రాన్స్‌ఫార్మర్లు ఇచ్చామో అదే రేట్లకు ఇస్తామని లోకేష్ భరోసా ఇచ్చారు.

### సబ్సిడీపై పరికరాలు అందజేస్తాం

చంద్రబాబు విజనరీ... జగన్ ఒక ప్రిజనరీ. చంద్రబాబు విద్యుత్ కొనుగోలు కోసం ఒప్పందం చేసుకుంటే వాటిని జగన్ ప్రభుత్వం రద్దు చేసింది. అందుకే రేట్లు విపరీతంగా పెరిగిపోయాయి. ట్రాన్స్‌ఫార్మర్లు సప్లై కూడా జగన్ బంధువులదే. అందుకే రేట్లు విపరీతంగా పెరిగిపోయాయి. ఆక్వా రైతుల పెట్టుబడులు తగ్గించి గిట్టుబాటు ధర కల్పిస్తాం. ప్రపంచంలో ఉన్న బెస్ట్ టెక్నాలజీ తీసుకొచ్చి మీ ఆదాయం పెంచే బాధ్యత మాది. గతంలో మాదిరిగా ఏరియేటర్లు, జనరేటర్లు అన్ని సబ్సిడీ లో అందిస్తామని లోకేష్ చెప్పారు.

### ఆక్వా రైతాంగాన్ని వేధిస్తున్నారు!

16 నెలలు జైల్లో ఉన్నవాడి చేతికి తాళాలు ఇస్తే రాష్ట్రాన్ని నాశనం చేసాడు. ఇప్పుడు పిల్ల సైకోలు ఆక్వా రైతుల్ని వేధిస్తున్నారు. ఉభయ గోదావరి జిల్లాలు అంటే ప్రశాంతమైన వాతావరణం ఉంటుంది. అలాంటి చోట కూడా వైసీపీ నాయకులు చిల్లర రాజకీయం మొదలు పెట్టారు. ఆక్వా సంబంధిత పరిశ్రమలను జగన్ ప్రభుత్వం వేధిస్తోంది. సీటీ ఛార్జీలు, పవర్ హాలిడే, విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఫీడ్, సీడ్, ప్రాసెసింగ్ యూనిట్లకి కావాల్సిన అన్ని రాయితీలు, ప్రోత్సాహకాలు అందిస్తాం. కల్తీ ఫీడ్, సీడ్ ఇచ్చే కంపెనీలపై కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. చెరువులు తవ్వుకోవడానికి అనుమతులు ఇవ్వకుండా తాత్సారం చేస్తోందని లోకేష్ విమర్శించారు.

### మెరుగైన పాలసీతో ఆదుకుంటాం!

టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే చెరువులు తవ్వుకోవడానికి మెరుగైన పాలసీ తీసుకొస్తాం. ఎటువంటి వేధింపులు లేకుండా, ఎక్కడికీ వెళ్ళే అవసరం లేకుండా ఫోన్ ద్వారా అనుమతులు వచ్చే విధానం తీసుకొస్తాం. జగన్ ఆక్వా రైతులకి ఏఎంసీ సెస్ 0.25 నుండి 1 శాతానికి పెంచాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే 0.25కి తగ్గిస్తామని లోకేష్ చెప్పారు.

ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు మాట్లాడుతూ ఆక్వా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. చేపలు, రొయ్యల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. జగన్ తీసుకొచ్చిన ఫీడ్, సీడ్ యాక్ట్‌తో రైతులకు కష్టాలు రెట్టింపు అయ్యాయన్నారు.

### ఆక్వారైతులు మాట్లాడుతూ...

ఫీడ్ రేటు పెరిగింది, కనీస మద్దతు ధర రాక ఆక్వా హాలిడే ఇచ్చే పరిస్థితి వచ్చింది. జగన్ పాలనలో విద్యుత్ ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియడం లేదు. దీని వలన అనేక ఇబ్బందులు పడుతున్నాం. జగన్ రూ.1.50 విద్యుత్ అందజేస్తాం అని చెప్పి మోసం చేశాడు. యూనిట్ కి రూ.3.50 వసూలు చేస్తున్నారు. అక్వా, నాన్ ఆక్వా జోన్ అని నిబంధనలు పెట్టారు. కోల్డ్ స్టోరేజ్ లు లేక ఇబ్బంది పడుతున్నాం. నెల్లూరు లో అక్వా యూనివర్సిటీ ఉంది. అలాంటి యూనివర్సిటీ పశ్చిమ గోదావరి జిల్లాలో కూడా పెట్టాలి. సీడ్ క్వాలిటీ తగ్గిపోయింది. ప్రభుత్వ నియంత్రణ లేక సీడ్ క్వాలిటీ తగ్గి రైతులు నష్టపోతున్నారు. బీమా సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నాం, కౌంట్ విధానం తో రైతులు నష్టపోతున్నాం.

### ట్రాన్స్‌ఫార్మర్ల రేటు విపరీతంగా పెంచేశారు!

టీడీపీ హయాంలో ట్రాన్స్‌ఫార్మర్లు సబ్సిడీలో ఇచ్చేవారు. ఇప్పుడు జగన్ ప్రభుత్వం ట్రాన్స్‌ఫార్మర్ల రేట్లు విపరీతంగా పెంచేసింది. జగన్ ప్రభుత్వం లో విద్యుత్ ధరలు విపరీతంగా పెంచి రైతులను దోచుకుంటున్నారు. ఖాళీ చెరువులకు కూడా వేలల్లో బిల్లు లు వస్తున్నాయి. జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత సీడ్ , ఫీడ్, మందులు, మినరల్స్, విద్యుత్, ఏరియేటర్ల రేట్లు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రభుత్వ ఆక్వా లాబ్స్ లేక ఇబ్బంది పడుతున్నాం. పెట్టుబడి పెరిగింది కానీ రొయ్య రేటు పెరగడం లేదు. స్థానిక అమ్మకాలు పెంచితే కానీ రైతు కి గిట్టుబాటు ధర వచ్చే అవకాశం లేదు. జగన్ పాలనలో వర్షాకాలంలో కూడా విద్యుత్ పోతుంది. ఆక్వా హాలిడే ప్రకటించే పరిస్థితి నెలకొంది. చేపల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. చేపల చెరువు తవ్వుకోవడానికి అనుమతులు ఇవ్వకుండా జగన్ ప్రభుత్వం ఇబ్బంది పెడుతున్నారు. విదేశీ మారకద్రవ్యం తీసుకొచ్చే ఆక్వా రంగాన్ని జగన్ నిర్లక్ష్యం చేసారని ఆక్వా రైతులు ఆవేదన వ్యక్తంచేశారు.

## తాగునీటి కోసం ఇబ్బందులు: కోలమూరు గ్రామస్తులు

ఉండి నియోజకవర్గం కోలమూరు గ్రామస్తులు నారా లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామస్తులు తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారు. మురికి నీరు తాగడంతో అనారోగ్యసమస్య ఎదురువుతోంది. ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోలేదు. ప్రజలంతా అక్వారంగంపై ఆధారపడి ఉన్నారు.ఆక్వా రైతులందరికీ విద్యుత్ సమస్య తీవ్రంగా ఉంది. కోలమూరులో 33కెవి సబ్ స్టేషన్ ఉన్నా అధిక విద్యుత్ కోతలు విధిస్తున్నారు. విద్యుత్ కోతల సమస్యతో రొయ్యలు డీఓ సమస్యతో చనిపోతున్నాయి. లో ఓల్టేజ్ ఉండటంతో ఇళ్లలోని విద్యుత్ పరికరాలు కాలిపోతున్నాయి.పంట కాల్వలు పూడిపోతున్నాయి. పూడిక తీయకపోవడంతో పంటలకు సరిగా నీరు రావడం లేదు.వరి పంటకు సరైన గిట్టుబాటు ధరలేదు. పండిన పంటలకు పరదాలు ఇవ్వకపోవడంతో ధాన్యం తడిచి మొలకలు వస్తున్నాయి. విద్యుత్ బిల్లులు ఎక్కువ రావడంతో పెన్షన్లు తొలగిస్తున్నారు. నాసిరకం మద్యం తాగడంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు.

**వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికీ 24 గంటల పాటూ మంచినీటి సరఫరా**

ప్రజల దాహార్తిని తీర్చేందుకు కేంద్రం జల్ జీవన్ మిషన్ ద్వారా నిధులు కేటాయించగా, వాటిని వినియోగించుకోలేని చేతగాని ముఖ్యమంత్రి జగన్. టీడీపీ రాగానే వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికీ 24 గంటల పాటూ మంచినీటిని సరఫరా చేస్తాం. 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన జగన్ కు..నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలన్న ఆలోచన లేదు. మేమొచ్చాక లో ఓల్టేజ్ సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్ ను ప్రజలు, అక్వా రైతులకు అందిస్తాం. నీరు - చెట్టు ద్వారా టీడీపీ హయాంలో కాల్వల్లో పూడిక తీయించేవాళ్లం..జగన్ వచ్చాక దాన్ని మరుగున పడేశాడు. నీటి తీరువా పెంచి రైతుల్ని దోచుకుంటున్నాడు తప్ప..సాగునీటి కాల్వలపై దృష్టడం లేదు. టీడీపీ వచ్చాక యేటా కాల్వల మరమ్మతులు, పూడికతీత చేపడతాం. వరి ధాన్యానికి గిట్టుబాటు ధర అందిస్తాం. విద్యుత్ ఛార్జీలను నియంత్రిస్తాం.విద్యుత్ బిల్లులు, రకరకాల సాకులు చూపి 6 లక్షల పెన్షన్లు పీకేశాడు. పెన్షన్లు తొలగించిన వారందరికీ టీడీపీ వచ్చాక మంజూరు చేస్తాం. రాష్ట్రంలో జె.బ్రాండ్ల మద్యం నిషేధిస్తాం.

## గ్రామంలోనే ఇళ్ల స్థలాలివ్వాలి: ఎన్‌ఆర్పీ అగ్రహారం గ్రామస్తులు

ఉండి నియోజకవర్గం ఎన్ఆర్పీ అగ్రహారం గ్రామస్తులు నారా లోకేష్ ను కలిసి సమస్యలపై వినతిపత్రం అందించారు. మా గ్రామంలో అధికంగా ఎస్సీ, బీసీలున్నారు. వారికి ఇళ్ల స్థలం కేటాయించి, ఇళ్లు నిర్మిస్తామని పాదయాత్ర సమయంలో జగన్ హామీ ఇచ్చారు. సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల ముందు 216 జాతీయ రహదారిని ఆనుకుని పాలకేంద్రం వద్ద 5.20 ఎకరాలను ఇళ్ల స్థలాలకు కేటాయించామని చెప్పారు. ఎన్నికల తర్వాత మహదేవపట్నం పరిధిలోని నిరుపయోగభూమి కేటాయించి ఊరి వదిలిపోవాలని అధికారులతో ఒత్తిడి తెస్తున్నారు. మా గ్రామంలోనే ఇళు లేనివారికి ఇళ్ల స్థలాలివ్వాలి.

**అర్హులైన పేదలందరికీ పక్కాఇళ్లు నిర్మిస్తాం**

మోసం, వంచనకు ప్రతిరూపం జగన్.కొండలు, గుట్టల్లో ఇళ్ల స్థలాలిచ్చారు. లక్ష విలువ చేసే భూమికి పది లక్షలు చెల్లించి రాష్ట్రంలో సుమారు రూ.7 వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారు.కొండలు, వాగుల్లో స్థలాలిచ్చి ఇల్లు కట్టుకోకపోతే పట్టా రద్దు చేస్తామని బెదిరిస్తున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక అర్హులైన పేదలందరికీ పక్కాఇళ్లు నిర్మిస్తాం.

# ఉండి నియోజకవర్గంలో హెూరెత్తిన యువగళం

దారిపొడవునా యువనేతకు అపూర్వస్వాగతం | నేడు భీమవరం బహిరంగసభలో లోకేష్ ప్రసంగం





తెలుగుదేశం పార్టీ కంచుకోట ఉండి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో యువనేత లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర దద్దరిల్లింది. దారిపొడవునా యువనేతకు అపూర్వస్వాగతం లభించింది. భారీ గజమాలలు, హారతులతో అభిమానులు, మహిళలు అడుగడుగునా యువనేతకు నీరాజనాలు పట్టారు. యువనేత సెల్ఫీల కోసం యువతీయువకులు పోటీపడ్డారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఫోటోలు దిగిన లోకేష్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తుకు గ్యారంటీ కరపత్రాలను పంచుతూ రాబోయే రోజుల్లో తాము ఏం చేయబోతున్నామో వివరించారు. విద్యుత్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు భారంగా మారాయని వివిధ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తంచేశారు. మరి కొద్ది నెలల్లో రాబోయే చంద్రన్న ప్రభుత్వం ధరలను అదుపుచేసి ఉపశమనం కలిగిస్తుందని లోకేష్ భరోసా ఇచ్చారు. భీమవరం శివార్లలో నర్సాపురం పార్లమెంటు పార్టీ అధ్యక్షురాలు తోట సీతామహాలక్ష్మి, సీనియర్ నాయకుడు పెన్మెత్స వెంకటేశ్వరరాజు నేతృత్వంలో యువనేతకు ఘనస్వాగతం లభించింది. భీమవరం నుంచి తరలివచ్చిన వేలాది కార్యకర్తలు, అభిమానులు భారీ గజమాలలతో యువనేతను ముంచెత్తారు. ఉదయం కోలమూరు శివారు క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన యువగళం పాదయాత్ర... పాములమర్రు, ఉండి మీదుగా భీమవరం అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. ఉండి కోట్ల ఫంక్షన్ హాలులో ఆక్వారైతులతో నిర్వహించిన ముఖాముఖి సమావేశమైన పెద్దఎత్తున ఆక్వారైతులు హాజరై తమ కష్టాలు చెప్పుకున్నారు. 204వ రోజు యువనేత లోకేష్ 13 కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2788.2 కి.మీ.లు పూర్తయింది. మంగళవారం సాయంత్రం భీమవరం ప్రకాశం చౌక్ లో జరిగే బహిరంగసభలో లోకేష్ ప్రసంగించనున్నారు.

































## కోస్తాంధ్రకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న ఐఎండీ -**

అమరావతి: నెల రోజుల విరామం అనంతరం ఏపీలో మళ్లీ వర్షాల జోరు మొదలైంది. గత రెండ్రోజులుగా రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో గణనీయమైన స్థాయిలో వర్షపాతం నమోదైంది. తాజాగా భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) అమరావతి విభాగం కోస్తాంధ్రకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఉత్తర కోస్తా, యానాం ప్రాంతాల్లో ఈ నెల 5, 6 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. దక్షిణ కోస్తా జిల్లాల్లో ఈ నెల 6న భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. కోస్తాంధ్ర, రాయలసీమలో నేడు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వివరించింది. రాబోయే రెండ్రోజుల్లో 11.56 సెంమీ నుంచి 20.44 సెంమీ వరకు రికార్డు స్థాయి వర్షపాతం నమోదయ్యే అవకాశముందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐఎండీ హెచ్చరించింది.

## వైసీపీ దొంగల పార్టీ

**ఆ పార్టీ అధ్యక్షుడే గజ దొంగ: కొల్లు**

కృష్ణా: వైసీపీ దొంగల పార్టీ అని.. ఆ పార్టీ అధ్యక్షుడే గజ దొంగ అంటూ టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి కొల్లు రవీంద్ర ఘాటె వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆర్థిక నేరస్తుడి పార్టీలో ఉన్న నాయకులు నోటికొచ్చినట్లు వాగుతున్నారన్నారు. ఐటీ నోటీసులు ఇస్తే.. చంద్రబాబు అవినీతి చేశారని దుష్ప్రచారం చేస్తారా అంటూ మండిపడ్డారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని జగన్ దోచుకున్నారంటూ వేల కోట్ల రూపాయల ఆస్తులు ఈడీ ఎటాచ్ చేసిందన్నారు. సీబీఐ, ఈడీ అధికారుల విచారణలో కూడా అవినీతి తేలిందన్నారు. నేడు కోర్టు వాయిదాలు ఎగ్గొట్టి, దాక్కుని తిరిగే వ్యక్తి జగన్ అని మండిపడ్డారు. నీతి, నిజాయతీ ఉంటే.. కోర్టుకు ఎందుకు వెళ్లడం లేదు జగన్ అని ప్రశ్నించారు. చంద్రబాబు అవినీతిని బయటకు తీస్తామన్న జగన్.. ఈ నాలుగేళ్లల్లో జగన్ ఏం చేయగలిగారన్నారు. చంద్రబాబుపై ఆరోపణలు రుజువు చేసే దమ్ము, ధైర్యం మీకు ఉందా అని నిలదీశారు. వైసీపీ నాయకుడే పెద్ద ఆర్థిక ఉగ్రవాది అని, సొంత బాబాయినే హత్య చేయించారని ఆరోపించారు. సొంత కుటుంబ సభ్యులపై ఆరోపణలు వస్తే.. నోరు మెదపరన్నారు. అవినాష్ రెడ్డిని రక్షించేందుకు ఢిల్లీ వెళ్లి కాళ్లు పట్టుకుంటున్నారని విమర్శించారు.

## మంత్రి కాకాణికి పీహెచ్‌డీ హాస్యాస్పదం: ప్రణవ్ గోపాల్

- వ్యవసాయ మంత్రిగా వ్యవసాయాన్ని భ్రష్టుపట్టించినందుకు ఇచ్చారా?
- కోర్టుల్లో దాచిన సాక్ష్యాలను దొంగిలించినందుకా?



అమరావతి: మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి పీహెచ్‌డీ ప్రదానం చేయటం అత్యంత హాస్యాస్పదమని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ అన్నారు. అసలు కాకాణికి పీహెచ్‌డీ పట్టా ఎందుకిచ్చారని సోమవారం ఒక ప్రకటనలో ప్రణవ్ గోపాల్ ప్రశ్నించారు. వ్యవసాయ శాఖ మంత్రిగా రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని నాశనం చేసినందుకా? 14, 15 ఆర్థిక సంఘం నిధులు ఎలా దారి మళ్లించాలి, పంచాయతీ వ్యవస్థను ఎలా నాశనం చేయాలో లోతుగా విశ్లేషించి, అధ్యయనం చేసినందుకు పీహెచ్‌డీ ఇచ్చారా? జగన్ రెడ్డి పంచాయతీల నిధులు కొల్లగొట్టి పంచాయతీలను నిర్వీర్యం చేస్తుంటే.. పంచాయతీ రాజ్ వ్యవస్థలో మార్పులు, నూతన సంస్కరణల అంశంపై పీహెచ్‌డీ చేసిన కాకాణి ఎందుకు ప్రశ్నించలేదు? నిధులు దారి మళ్లించి, చివరికి బల్బులు పెట్టడానికి, డ్రైనేజీల్లో మురుగు తొలగించడానికి కూడా నిధుల్లేక పంచాయతీలు అవస్థలు పడడమే నూతన సంస్కరణలా? ఇసుకను దోచేస్తున్నందుకు పీహెచ్‌డీ ఇవ్వాలి. కోర్టుల్లో దాచిపెట్టిన సాక్ష్యాలను ఎత్తుకెళ్లినందుకు పీహెచ్‌డీ ఇవ్వాలి. చట్ట సభలన్నా, వ్యవస్థలన్నా, న్యాయ స్థానాలన్నా కనీస గౌరవం లేకుండా వ్యవహరించే కాకాణిలాంటి వారికి పీహెచ్‌డీ ఇవ్వడాన్ని మించిన ఘోరం ఇంకోటి ఉండదు. కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఇచ్చిన పీహెచ్‌డీ పట్టాను తక్షణమే వెనక్కి తీసుకోవాలి. అప్పుడే విద్యా వ్యవస్థపై సామాన్యులకు గౌరవం పెరుగుతుందని ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు.

## వైఎస్ వివేకా హత్య కేసు.. భాస్కర్ రెడ్డికి చుక్కెదురు

- బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన తెలంగాణ హైకోర్టు
- ఉదయ్ కుమార్ రెడ్డి బెయిల్‌కూ నిరాకరణ
- చంచల్ గూడ జైలులో రిమాండ్ ఖైదీలుగా భాస్కర్ రెడ్డి, ఉదయ్

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడు వైఎస్ భాస్కర్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ ను తిరస్కరించింది. సోమవారం కేసు విచారణలో భాగంగా భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్ ను కొట్టేసింది. ఆయనతో పాటు మరో నిందితుడు ఉదయ్ కుమార్ పిటిషన్ ను కూడా న్యాయస్థానం తిరస్కరించింది. ఈ కేసులో ఈ ఏడాది ఏప్రిల్ 16న అరెస్ట్ అయిన వైఎస్ భాస్కర్ రెడ్డి ప్రస్తుతం రిమాండ్ ఖైదీగా చంచల్ గూడ జైలులో ఉన్నారు. గజ్జల ఉదయ్ కుమార్ కూడా అదే జైలులో ఉన్నారు.

వైఎస్ వివేకా హత్య కేసు విచారిస్తున్న సీబీఐ అధికారులు ఈ ఏడాది ఏప్రిల్ 16న వైఎస్ భాస్కర్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. పులివెందులలోని భాస్కర్ రెడ్డి నివాసానికి వెళ్లి అరెస్టు చేశారు. అంతకు ముందే గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. కోర్టు ఆదేశాల మేరకు వారిద్దరినీ చంచల్ గూడ జైలుకు తరలించారు. దీంతో బెయిల్ కోసం భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ విడివిడిగా బెయిల్ పిటిషన్లు దాఖలు చేసుకోగా.. కింది కోర్టు తిరస్కరించింది. కింది కోర్టు తీర్పును నిందితులు హైకోర్టులో సవాల్ చేశారు. ఈ అప్పీల్ పై తెలంగాణ హైకోర్టు సోమవారం విచారించింది. ఇరువైపుల వాదనలు విన్నాక నిందితుల బెయిల్ పిటిషన్లను తిరస్కరించింది.

### 6వ తేదీ తరువాతే జీతాలు, పెన్షన్లు

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు అగస్టు నెల వేతనాలు ఇంకా అందలేదు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పింఛన్ల సొమ్ము జమకాలేదు. 4వ తేదీ వచ్చినా వేతనాలు, పింఛన్లు రాకపోవడంతో వారంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేతనాలు, పింఛన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా రూ.5,500 కోట్లు వెచ్చించాలి. అయితే ఆర్థిక ఇబ్బందుల వల్ల వేతనాలు, పింఛన్ల చెల్లింపు ప్రతి నెలా అలస్యమవుతూనే ఉంది. అప్పు లభిస్తేనే ప్రభుత్వం వీటిని చెల్లించగలుగుతోంది. గత మంగళవారం ప్రభుత్వం రూ.1,000 కోట్ల మేర రుణం తీసుకున్నప్పటికీ అవి చేబదుళ్లు, ఓడీకి సరిపోయాయి. మంగళవారం రిజర్వు బ్యాంకు నిర్వహించే సెక్యూరిటీ వేలంలో పాల్గొని ప్రభుత్వం రూ.3 వేల కోట్ల రుణం తీసుకోనుంది. ఆ నిధులు బుధవారం నాటికి ఖజానాకు చేరతాయి. ఆ తర్వాతే వేతనాలు, పింఛన్లు చెల్లించే అవకాశం ఉంది.

### రాజధాని రైతులకు కౌలు ఎప్పుడు ఇస్తారు: హైకోర్టు

అమరావతి: కౌలు చెల్లింపు పై హైకోర్టులో రాజధాని రైతులు దాఖలు చేసిన వ్యాజ్యంపై సోమవారం విచారణ జరిగింది. రైతుల తరపున సీనియర్ న్యాయవాది ఉన్నం మురళీధర్ వాదనలు వినిపించారు. ఈ ఏడాది మే నెలలోనే రైతులకు కౌలు చెల్లించాల్సి ఉండగా, నేటి వరకూ ఇవ్వలేదని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. కౌలు మినహా, వేరే ఆధారం లేకపోవడంతో రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కోర్టుకు వివరించారు. గతంలో పిటిషన్ వేస్తే కేవలం పిటిషన్ వేసిన రైతుకు మాత్రమే కౌలు ఇచ్చి, మిగతా రైతులకు ఇవ్వలేదని పేర్కొన్నారు. దీని వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని న్యాయవాది మురళీధర్ వాదించారు. కౌలు ఎప్పుడు ఇస్తారని సీఆర్‌డీఏ, ప్రభుత్వం తరపు న్యాయవాదులను హైకోర్టు ప్రశ్నించింది. తాము ప్రభుత్వం నుంచి ఆదేశాలు తీసుకుంటామని ప్రభుత్వ న్యాయవాది చెప్పడంతో... ఈ నెల 12వ తేదీ లోపు ప్రభుత్వం సమాధానాలతో రావాలని కోర్టు ఆదేశించింది. కేసు విచారణను 12వ తేదీకి వాయిదా వేసింది.

## యువగళం పాదయాత్రకు రక్షణ కల్పించడంలో పోలీసులు విఫలం

### డీజీపీకి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య లేఖ



అమరావతి (చైతన్యరథం): మాజీమంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు తగిన రక్షణ ఏర్పాట్లు చేయటంలో పోలీసు యంత్రాంగం విఫలమైందని పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. ఆ మేరకు సోమవారం రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డికి వర్ల ఒక లేఖ రాశారు. గతంలో అనేకమార్లు నేను స్వయంగా డీజీపీకి లేఖలు రాసాను. కానీ, పోలీసుల తీరులో మాత్రం మార్పు రాలేదు. సెప్టెంబర్ 2,3 తారీఖుల్లో పాదయాత్ర ఉంగుటూరు నియోజకవర్గానికి చేరుకుంది. నిడమర్రు మండలం నుంచి మందలపర్రు చేరుకున్న సమయంలో వైసీపీ గూండాలు పాదయాత్రపై దాడిచేశారు. పాదయాత్రలోని వాహనాలపై దాడిచేసి అందులో పాల్గొన్న ప్రజలను బూతులు తిడుతూ బెదిరించారు. పాదయాత్రకు రక్షణ కల్పించడంలో పోలీసులు పూర్తిగా వైఫల్యం చెందారు. పోలీసుల పర్యవేక్షణలోనే పాదయాత్రపై తీవ్రమైన దాడులు జరుగుతున్నాయి. మందలపర్రులోని పాదయాత్ర మార్గంలోకి వైసీపీ గూండాలను అనుమతించాల్సిన అవసరం ఏమిటి? పోలీసుల తమ విధి నిర్వహణ సక్రమంగా చేయకుండా నిస్తేజంగా ఉండిపోవడానికి కారణం ఏమిటి? పాదయాత్ర మార్గంలో వైసీపీ ఫ్లెక్సీలు కట్టేందుకు వైసీపీ మద్దతుదారులను ఎందుకు అనుమతిస్తున్నారు. పాదయాత్ర శాంతియుతంగా జరిగేలా తగిన భద్రతా ఏర్పాట్లు కల్పించాలని మరోసారు కోరుతున్నా. మందలపర్రులో పాదయాత్రపై దాడిచేసిన వైసీపీ గూండాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. విధి నిర్వహణలో విఫలమై మందలపర్రులో పాదయాత్రపై దాడికి అనుమతించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని వర్ల తన లేఖలో కోరారు.

## జగన్ రెడ్డి విదేశాలకు వెళ్లినా ముఖ్యమంత్రి బాధ్యతల్ని ఉప ముఖ్యమంత్రులకు ఇవ్వరా?

- గొప్పలు చెప్పుకునేందుకే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఉపముఖ్యమంత్రి పదవులా?
- బాధ్యతలు అప్పగించేందుకు ఆ వర్గాలు పనికిరావా
- సర్వం తానై వ్యవహరించే సజ్జల రామకృష్ణారెడ్డిని అనధికారికంగా డీఫ్యాక్టో ముఖ్యమంత్రిగా ప్రకటించారా
- ముఖ్యమంత్రి స్పష్టత ఇవ్వాలన్న టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని పరిస్థితులు, ప్రజల కష్టాలు గాలికి వదిలేసి ప్రత్యేక విమానంలో సతీసమేతంగా 9 రోజుల వ్యక్తిగత పర్యటన నిమిత్తం లండన్ వెళ్లిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి విదేశాలకు వెళ్లేటప్పుడు, తన బాధ్యతలను ఎవరికైనా అప్పగించి వెళ్లాల్సిందని టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ అన్నారు. రాష్ట్రంలో ఏదైనా జరగరానిది జరిగితే, ప్రజలకు ఏవైనా ఇబ్బందులు, సమస్యలు వస్తే ముఖ్యమంత్రి స్థానంలో ఉండి, అధికార యంత్రాంగాన్ని ఎవరు నడిపిస్తారని రఫీ ప్రశ్నించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాతావరణ శాఖ రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని హెచ్చరించింది.. ఈ నేపథ్యంలో వర్షప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు రక్షణగా, వారికి అందించాల్సిన సహాయ చర్యలపై అధికారుల్ని అప్రమత్తం చేసి, వారి ద్వారా సహాయక చర్యలు జరిగేలా చూడాల్సిన బాధ్యతను ప్రభుత్వం తరుపున ఎవరు నిర్వర్తిస్తారు అన్న సందేహం ప్రజల్లో ఉందన్నారు. లండన్ నుంచే ముఖ్యమంత్రి తన కార్యకలాపాలు సాగించే అవకాశం కూడా లేదు. కారణం భారతదేశంలోని సమయానికి, అక్కడి సమయానికి మధ్య 5, 6 గంటల వ్యత్యాసం ఉండటం. రాష్ట్రానికి ఐదుగురు ఉపముఖ్యమంత్రులు ఉన్నారు. వారిలో ఎవరినీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఇన్ ఛార్జ్ గా నియమించలేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఉపముఖ్యమంత్రి పదవులు ఇచ్చానని గొప్పలు చెప్పుకుంటున్న జగన్ రెడ్డి, వారిలో ఏ ఒక్కరినీ ఎందుకు ఇన్ ఛార్జ్ ముఖ్యమంత్రిగా నియమించలేదన్నదే ఇప్పుడు ప్రజల సందేహం. ఉప ముఖ్యమంత్రులంటే ముఖ్యమంత్రి దృష్టిలో ఉత్సవ విగ్రహాలేనా అని రఫీ ప్రశ్నించారు.

### జగన్ రెడ్డి విదేశాల్లో ఉన్నందున బాధ్యతలు ఎవరికి అప్పగించారు?

ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి జగన్ రెడ్డి తన బాధ్యతలు అప్పగించారా? లేక తాను నమ్మి, రాష్ట్రాన్ని నాలుగు భాగాలు చేసి, గతంలో నలుగురు రెడ్లకు అప్పగించారు కదా.. వారిలో ఎవరికైనా అప్పగించారా? పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఏమైనా బాధ్యతలు నిర్వహిస్తారా? ఇలాంటి అనేక ప్రశ్నలు ప్రజల్లో ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే రాష్ట్రంలో పరిపాలన దశ, దిశా లేకుండా నడుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ కోతలు ఎక్కువయ్యాయి. గృహావసరాలకు విద్యుత్ ఇవ్వడం కోసం ప్రభుత్వం పరిశ్రమలకు కోతలు విధిస్తోంది. దాంతో కార్మికులు ఉపాధిలేక రోడ్డున పడే పరిస్థితి. ఇలా అనేక సమస్యలు ఉన్నాయి. వీటన్నింటిపై ఎప్పటికప్పుడు దృష్టి పెట్టి ప్రజల తరుపున స్పందించి ఎవరు ముఖ్యమంత్రి బాధ్యతలు నిర్వహిస్తారో, తన స్థానంలో ఉండి ఎవరు రాష్ట్రాన్ని పాలిస్తారో, అందుకు ఎవరిని నియమించారో జగన్ రెడ్డి తక్షణమే ప్రజలకు సమాధానం చెప్పాలి. ఐదుగురు ఉపముఖ్యమంత్రులు ఉండి కూడా ముఖ్యమంత్రి లేనప్పుడు రాష్ట్రాన్ని నడిపించలేని స్థితిలో ఎందుకున్నారు? ముఖ్యమంత్రి విదేశాలకు వెళ్లినప్పుడు ఉపముఖ్యమంత్రులుగా ఉన్నవారిలో ఒక్కరు కూడా రాష్ట్ర పాలనాపగ్గాలు చేపట్టడానికి అర్హులు కారా? ఉప ముఖ్యమంత్రుల విధినిర్వహణ ఏమిటో జగన్ రెడ్డి వెంటనే స్పష్టం చేయాలి. మంత్రికీ, ఉపముఖ్యమంత్రికి ఉన్న తేడా, ఇద్దరికీ అధికారాల్లో ఉన్న వ్యత్యాసం ఏమిటో కూడా చెప్పాలి. ఉప ముఖ్యమంత్రులుగా ఉండి ఏమీ చేయలేని స్థితిలో ఎందుకున్నామనే దానిపై వారు కూడా తమను తాము ప్రశ్నించుకోవాలి. తనకు ఉపముఖ్యమంత్రులపై నమ్మకం లేదు... డీఫ్యాక్టో సీఎం సజ్జల రామకృష్ణారెడ్డే సర్వం తానై వ్యవహరిస్తారని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, డీజీపీకి సీఎం జగన్ రెడ్డి అనధికారికంగా చెప్పారా.. ఒకవేళ చెబితే అలా చెప్పడం ఎంతవరకు సరైనది అనేదానిపై జగన్ రెడ్డి వెంటనే స్పష్టత ఇవ్వాలి. రాష్ట్రాన్ని పాలించే నాథుడు ఎవరో జగన్ రెడ్డి తక్షణమే వెల్లడించాలని రఫీ డిమాండ్ చేశారు.

## యువగళం పాదయాత్రపై వైసీపీ గూండాల దాడి దుర్మార్గం

- పోలీసులే వైసీపీ ఫ్లెక్సీలు కడుతూ, టీడీపీ నేతలపై అక్రమ కేసులు పెడతారా?
- 200మంది అమరావతి రైతులను బలిగొన్న జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు శిక్షించే రోజు దగ్గర్లోనే..
- టీడీపీ అధికార ప్రతినిధి పాతర్ల రమేశ్ మండిపాటు



అమరావతి (చైతన్యరథం): నారా లోకేష్ యువగళం పాదయాత్రలో వైసీపీ గూండాల దాడి అత్యంత దుర్మార్గమని, లోకేశ్ పాదయాత్ర చూసి వైసీపీ నేతలకు వణుకుపుడుతోందని టీడీపీ అధికారప్రతినిధి పాతర్ల రమేశ్ విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రశాంతమైన గోదావరి జిల్లాల్లో వైసీపీ గూండాలు కావాలనే లోకేశ్ యువగళం యాత్రను అడ్డుకుంటున్నారన్నారు. వారిని కట్టడి చేయాల్సిన పోలీసులు ప్రేక్షకపాత్రకే పరిమిత మయ్యారు. లోకేశ్ పాదయాత్రకు ఎవరు ఎలాంటి అడ్డంకులు సృష్టించినా ప్రభుత్వమే బాధ్యత వహించాలి. పోలీసులే వైసీపీ ఫ్లెక్సీలు కడుతూ, టీడీపీ ఫ్లెక్సీలు తీసేస్తున్నారు. టీడీపీ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారు. లోకేశ్ ను ఉద్దేశించి రాజమండ్రి ఎంపీ భరత్ ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారు. ఆయన కళ్లతో చూస్తే యువగళం పాదయాత్ర లో జనం ఉన్నారో లేదో తెలుస్తుంది. వైసీపీ ఎంపీలకు ప్రత్యేక హెూదాపై మాట్లాడే ధైర్యం లేదుగానీ, యువగళం యాత్రపై విమర్శలు చేయడం తెలుసునని రమేష్ ఎద్దేవా చేశారు. అమరావతి రైతులు 1300 రోజులకు పైగా పోరాడుతుంటే, వారిని పోలీసులతో అణచి వేయాలని ప్రభుత్వం చూడటం దుర్మార్గం. అమరావతిలో 200 మంది రైతుల్ని బలి తీసుకున్న జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు శిక్షించే రోజు దగ్గర్లోనే ఉంది. దళితులు, బీసీలపై ఈ ప్రభుత్వంలో దాడులు ఎక్కువయ్యాయి. ఇలాంటి ఘటనలన్నింటిపై టీడీపీ ప్రభుత్వం రాగానే విచారణ జరిపించి, తప్పుచేసిన వారిని శిక్షిస్తాం. రాజధానికి రైతులు ఇచ్చిన భూముల్ని వేలంద్వారా అమ్మేందుకు జగన్ ప్రభుత్వం సిద్ధమైంది. ఎకరం రూ.6 కోట్లకు అమ్మడానికి ఇప్పటికే ప్రణాళికలు వేసింది. జగన్ రెడ్డి చర్యల్ని ప్రజలు గమనిస్తున్నారు. రైతులు 34 వేల ఎకరాలు రాజధాని నిర్మాణానికి ఇస్తే, అమరావతిని నాశనం చేసిన జగన్ రెడ్డి మూడు రాజధానులంటున్నారు. 151 మంది ఎమ్మెల్యేల బలముందని జగన్ రెడ్డి ఇప్పుడు ఇష్టమొచ్చినట్టు చేయవచ్చు. కానీ ప్రజలు వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించి, చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేయడానికి ఎదురు చూస్తున్నారు. వాస్తవం గ్రహించి ముఖ్యమంత్రి ఇప్పటికైనా జాగ్రత్తగా వ్యవహరిస్తే మంచిదని రమేశ్ హితవు పలికారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది వాట్సాప్ నెంబర్‌కి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలు ఒక ఫోటో జత చేసి పంపించగలరు

9618727040

# సిగ్గు... సిగ్గు... మెడికల్ సీట్లలోను కాసుల కక్కుర్తి

## ప్రభుత్వ నిర్ణయంపై భగ్గుమన్న టీడీపీ

### వైసీపీ పాలనలో అంగట్లో ఎంబిబిఎస్ సీట్లు..



అనంతపురం(చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థులకు విదేశీ విద్యను... వైద్య విద్యను దూరం చేసే ప్రక్రియకు పూనుకోవడం దుర్మార్గమని అనంతపురం పార్లమెంట్ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు అవల కృష్ణయ్య, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నరసింహులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ చర్యను ఖండిస్తూ సోమవారం అనంతపురం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం చేస్తున్న దుష్ట చర్యను ఆపాలని వినతిపత్రం అందజేశారు.

### మెడికల్ సీట్లు అమ్ముకునే నీచస్థితిలో ఏపీ ప్రభుత్వం



కర్నూలు (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం బీసీ, ఎస్సీ, మైనార్టీ విద్యార్థుల విదేశీ విద్య వాటాను కూడా అమ్ముకునే నీచ స్థితికి చేరిందని కర్నూలు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు సత్రం రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సోమవారం కర్నూలు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మహేష్ గౌడు, కర్నూల్ పార్లమెంట్ బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సీట్లు అమ్ముకోవడం దుర్మార్గం



హిందూపురం (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం... సీఎం జగన్మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రావలసిన విదేశీ విద్య యొక్క సీట్లు కూడా అమ్ముకునే దుస్థితికి దిగజారడాన్ని వ్యతిరేకిస్తూ... హిందూపూర్ పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు కుంటిమద్ది రంగయ్య అధ్వర్యంలో సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందూపూర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ దాసరి శ్రీధర్, పార్లమెంటు బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, రాష్ట్ర బీసీ సెల్ సెక్రెటరీ జరిపిటి అంజనప్ప తదితరులు పాల్గొన్నారు.



### సమాజానికి దశ, దిశ నేర్పే విద్యను అమ్ముకోవడం దివాళాకోరుతనం

విశాఖ (చైతన్యరథం): సమాజానికి దశ,దిశ నేర్పే విద్యను రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం బాధాకరమని, రాష్ట్రంలో కొత్తగ ఏర్పాటైన మెడికల్ కాలేజీల్లోని సీట్లను కూడ అమ్మకానికి పెడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యంత దుర్మార్గమని బీసీసెల్ అధ్యక్షులు తమ్మిన విజయ్ కుమార్ అన్నారు. ప్రధాన కార్యదర్శి అనసూరి మధుసూదనరావు మాట్లాడుతూ... కన్వీనర్ కోటాలో 50/సీట్లు, 35/సీట్లు, సెల్ఫ్ ఫైనాన్సింగ్ విధానంలో ఎన్ఆర్ఐ కోటాలో మిగిలిన 15 శాతం సీట్లు భర్తీ చేసేందుకు సిద్ధపడటం బాధాకరమన్నారు. కొత్త మెడికల్ కాలేజీల్లో 160 సీట్లు బడుగు బలహీన వర్గాలకు దక్కాల్సిన సీట్లను అమ్ముకోవడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ చర్యను ఖండిస్తూ విశాఖ కలెక్టర్ మల్లికార్జున రావుకి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం తమ చర్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మెడికల్ సీట్ల అమ్మడం దారుణం... మండిపడ్డ వనమాడి కొండబాబు



కాకినాడ (చైతన్యరథం): ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్ సీట్లను జగన్‌రెడ్డి ప్రభుత్వం సంతలో సరుకుల్లా అమ్మకానికి పెట్టడం దుర్మార్గమని టీడీపీ మాజీ ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ ప్రధాన కార్యదర్శి కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ అధ్వర్యంలో కాకినాడ జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. కొత్త కాలేజీలు వస్తే తమ ఎంబీబీఎస్ కల నెరవేరుతుందనుకున్న బడుగు, బలహీన వర్గాల ఆశను జగన్ రెడ్డి చిదిమేశారంటూ మండిపడ్డారు. తాను పేదల పక్షమని మాటలు చెప్పే జగన్.. ఆచరణలో మాత్రం పైసలు ఇచ్చిన వారికే మెడికల్ సీట్లు కట్టబెట్టడం పెత్తందారీ ఆలోచన కాక మరేంటని నిలదీశారు. ప్రైవేటు, మెడికల్ కాలేజీల్లో సైతం ఏ కేటగిరీ సీట్లను రిజర్వేషన్ ప్రాతిపదికన ఇస్తుంటే.. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో వాటిని ఎత్తేసి పేదలకు జగన్ తీవ్ర అన్యాయం చేస్తున్నాడంటూ మండిపడ్డారు.

### రాష్ట్రంలో అమ్మకానికి వైద్య విద్య



మచిలీపట్నం (చైతన్యరథం): రాష్ట్రంలోని వైద్యవిద్యకు కోసం మెరిట్ కోటాకు కేటాయించే సీట్లను రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం దుర్మార్గమని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు కాకు మల్లికార్జున యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కృష్ణాజిల్లా కలెక్టర్ ఢిల్లీరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... రిజర్వేషన్ సీట్లునే బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కోల్పోతున్నారని వెంటనే వాటిని జనరల్ కేటగిరి జనరల్‌లో తీసుకోవాలి... రిజర్వేషన్ రిజర్వేషన్‌కి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ సీట్లు అమ్ముకోవడం దారుణం

#### జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నాలో టీడీపీ నాయకులు



రాజమహేంద్రవరం : రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లోని ఎంబీబీఎస్ సీట్లను అమ్మకానికి పెట్టి వాటి ద్వారా కూడా లక్షలకు లక్షలు సంపాదించాలని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమని తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపడ్డారు. ప్రభుత్వం నిర్ణయంతో విద్యా పథకాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేసారు. తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో బీసీ, ముస్లిం మైనారిటీల పోరుబాట పేరుతో టీడీపీ నూర్బాషా ముస్లిం సాధికార సమితి, శెట్టిబలిజ సాధికార సమితి, మైనారిటీ సెల్, తూర్పు గోదావరి జిల్లా టీడీపీ బీసీ సెల్ ఆధ్వర్యంలో తూర్పు గోదావరి జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందచేసి జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన మెడికల్ కాలేజీల్లోని సీట్లను కూడా అమ్మకానికి పెడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యంత దుర్మార్గమన్నారు. కన్వీనర్ కోటాలో 50 శాతం సీట్లు, 35 శాతం సీట్లు సెల్ఫ్ ఫైనాన్సింగ్ విధానంలో, ఎన్ఆర్ఐ కోటాలో మిగిలిన 15 శాతం సీట్లు భర్తీ చేసేందుకు సిద్ధపడడం బాధాకరమని వ్యాఖ్యానించారు. ఈ నిర్ణయంతో అధికంగా నష్టపోయేది బడుగు బలహీన వర్గాలేనని, ఎస్సీ విద్యార్థులు 48 సీట్లు, ఎస్టీ విద్యార్థులు 19, బీసీ విద్యార్థులు 93 సీట్లు నష్టపోతారన్నారు. మొత్తంగా కొత్త కాలేజీల్లో 160 సీట్లు బడుగులకు దూరం చేయడం సరైన నిర్ణయం కాదన్నారు. ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకుని బడుగు, బలహీన వర్గాలకు దామాషా ప్రకారం సీట్లు పొందేలా చూడాలని కోరారు. అలా చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమం చేపట్టడానికి సిద్ధమని ప్రకటించారు.

### రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లోని ఎంబిబిఎస్ సీట్లను అమ్మకానికి పెట్టడంపై నిరసన



అనకాపల్లి (చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లోని ఎంబిబిఎస్ సీట్లను అమ్మకానికి పెట్టడం, విద్యా పథకాల్లో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు జరుగుతున్న అన్యాయంపై రాష్ట్ర బిసి ఫెడరేషన్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర పిలుపుమేరకు సోను వారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధీమరశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కసిరెడ్డి ప్రసాద్, రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు గుర్రం నూకరాజు, రాష్ట్ర బిసి యాత సాధికారిత కన్వీనర్ ఒనుం శ్రీనివాస్, అనకాపల్లి జిల్లా బిసి సాధికారత కన్వీనర్ సబ్బు శ్రీనివాస్ యాదవ్, బీసీ అధ్యక్షులు గింజల లక్ష్మణ రావు, జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షులు దాడి శ్రీనివాసరావు, జిల్లా బిసి సెల్: ప్రధాన కార్యదర్శి రిషిపూడి రమణ, జిల్లా బీసీ సెల్: నాయకులు అండిబోయిన శేషు తదితరులు పాల్గొన్నారు.

# లోకేశ్ వేస్తున్న అడుగులు, జగన్ గుండెల్లో పిడుగులు?

యువగళం పాదయాత్రలో లోకేష్ వేస్తున్న అడుగులు జగన్ గుండెల్లో పిడుగులుగా మారాయా అంటే, అవుననిపిస్తున్నది జరుగుతున్న పరిణామాలనుబట్టి. యువగళం జగన్ వెన్నులో తేళ్ళు, జెర్రులు, పాములు పాకిస్తున్నది. కలలు కనడం కాదు కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. యువగళం మహా విస్ఫోటనంతో జగన్ శిభిరం కలవరం చెందుతుంది. భయమే శ్వాసగా మారి దిక్కు తోచక దిక్కుమాలిన దాడులకు ఉసి గొల్పుతున్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాద యాత్రపై వైసీపీ మూకలు దాడులు కొనసాగిస్తున్నారు. పాదయాత్రను అడ్డుకోవాలనే దురుద్దేశంతో వైసీపీకి చెందిన అల్లరి మూకలు ఇష్టానుసారం వ్యవహరి స్తున్నాయి. లోకేష్ పాదయాత్ర ద్వారా ప్రజలను చైతన్యం చెయ్యడంతో తన పీఠానికి ఎక్కడ దూరమౌ తామోనన్న ఆందోళనలతో పాదయాత్రను అడ్డుకొం టున్నారు. పాదయాత్ర దారిలో తెలుగు శ్రేణులను రెచ్చగొట్టేలా ఫ్లెక్సీలు పెడుతున్నారు. పాదయాత్ర 200 రోజులు దాటిన తరువాత కూడా అడ్డుకోవాలని చూడటం జగన్ అండ్ కో భ్రమే అవుతుంది. పాదయాత్ర ఏలూరు జిల్లా నిడమర్రు మండలం మందలపర్రు గ్రామంలో కొందరు వైసీపీ గూండాలు టీడీపీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పాదయాత్రలో ఉన్న వారిపై వైసీపీ కార్యకర్తలు రాళ్ల దాడులు చేశారు. ఈ ఘటనలో కొంత మంది తెలుగుదేశం నాయకులకు గాయాలయ్యాయి. కార్ల అద్దాలు ధ్వంసమయ్యాయి. లోకేశ్ పాదయాత్రకు వస్తున్న విశేష ప్రజాదరణను చూసి వైసీపీ నాయకులు ఓర్వలేని తనంతో దాడులకు పాల్పడుతున్నారు. వైసీపీ కార్య కర్తలు రాళ్ళు చేతబూని స్వైర విహారం చేస్తున్నా పోలీ సులది ప్రేక్షక పాత్రే అని చెప్పాలి. అంతే కాదు తర్వాత లోకేష్ మధ్యాహ్నం లంచ్ క్యాంపులోకి వచ్చిన పోలీ సులు బయటికి రండి అంటూ తెలుగుదేశం నాయకులపై సవాళ్ళు వేస్తున్నారు. ప్రశాంతంగా జరుగుతున్న పాదయాత్రపై రాక్షసత్వం ప్రదర్శించడం అమానుషం. గతంలో రాక్షసత్వాన్ని తలపించే క్రూరమైన విధానాలు అమలు చేయడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎరుగం. లోకేష్ పాదయాత్రపై ప్రభుత్వం ఇంత రాద్ధాంతం చెయ్యడం అవసరమా? జగన్‌రెడ్డి ప్రభుత్వానికి ఎందుకంత భయం? ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిన జగన్‌రెడ్డి రక,రకాల విన్యాసాలు చేస్తున్నారు. ఆయన పాలనలో అభివృద్ధి అనేది మిధ్యగా మారింది. అసమర్థ పాలనపై గళం విప్పితే సమస్యలను సానుకూలంగా విశ్లేషించు కోవడం మాని ప్రశ్నిస్తున్న లోకేష్ గొంతు నొక్కాలని చూస్తున్నారు. తన ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధపడిన విషయం జగన్‌కి అర్థం అయింది. లోకేష్ పాదయాత్రలో ప్రభుత్వంపై సంధిస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక వైసీపీ గుండాలను ఉసిగొల్పుతున్నారు. లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడం అంటే అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని అడ్డుకొన్న చందమే అవుతుంది. పైగా పడిపోయిన వైసీపీ ఫ్లెక్సీలను కూడా పోలీసులే దగ్గర వుండి కడుతున్నారు. పోలీసు వ్యవస్థ ఇంత దిగజారి పోయింది. పోలీసులు వైసీపీకి ప్రైవేటు సైన్యంలా వ్యవహరిస్తున్నరని, రాష్ట్రంలో చట్టబద్ధ పాలన లేదని, ఎంపిక చేసిన పోలీసులే కొందరు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని, ప్రజాస్వామ్యం కంటే రాచరిక పరిపాలనే నయం అనుకొనే పరిస్తితి తెచ్చారని ఆ మధ్య సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ గోపాల గౌడ చేసిన వ్యాఖ్యలు వైసీపీ గూండాలు చేస్తున్న దాడులకు అద్దం పడుతున్నాయి.

### యువగళం వలంటీర్లకు సెల్యూట్

ఉన్మాదమే ఊపిరిగా పాలనసాగిస్తున్న జగన్ రెడ్డి అరాచకాన్ని, అణచివేతను, అకృత్యాలను అధిగమించి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర 200 రోజులు దాటడం సామాన్యమైన విషయం కాదు. దీని వెనుక ఒక అద్భుతమైన, పటిష్టమైన రక్షణ వలంటీరు వ్యవస్థ కృషి ఎంతో ఉంది. నిజంగా వారి ప్రాణాలను అడ్డుపెట్టి యువగళం పాదయాత్రకు రక్షాగా నిలుస్తున్నారు. లోకేశ్‌కు రక్షణ కవచంలా నిలుస్తూ వైసీపీ గుండాలు చేస్తున్న దాడులను ముందుండి ఎదుర్కొంటున్నారు. కుప్పంలో పాదయాత్ర మొదలైనప్పటి నుండి వలంటీర్లు తమ కుటుంబాలను వదిలి లోకేశ్‌తో నడుస్తూ ఆయనకి అండగా నిలవడం అభినందనీయం. లోకేష్ బస్సు దిగినప్పటి నుంచి తిరిగి రాత్రి బసకోసం బస్సు ఎక్కేవరకు అనుక్షణం అప్రమత్తంగా వలంటీర్లు కంటికి రెప్పలా రక్షణ కవచంగా నిలుస్తున్నారు. పాదయాత్రలో వలంటీర్ల కృషి అభినందనీయం. పాదయాత్రకు పోలీస్ సహకారం లేదు. వారు వున్నా పాదయాత్ర సమాచారం ప్రభుత్వానికి చేరవెయ్యడానికి తప్ప పాదయాత్రకు సహకారం అందించడం లేదు. ఈ పరిస్థితుల్లో అన్నీ తామై వలంటీర్లు పాదయాత్రను ముందుకు నడిపిస్తున్నారు. కరపత్రాల పంపిణీ, సెల్ఫీ విత్ లోకేశ్, రోప్ పార్టీ, తాగునీరు అందించడం, వైసీపీ గుండాల దాడులు ఎదుర్కోవడం వరకు వలంటీర్ల కృషి ఎంతో వుంది. వారు అంత సమర్ధవంతంగా వుండకపోతే వైసీపీ గూండాలు యువగళం పాదయాత్రపై మరెన్నో దాడులు చేసేవారు. మాకు ఎన్ని ఇబ్బందులు వచ్చినా పాదయాత్ర ఆగకుండా కొనసాగాలన్నదే మా లక్ష్యమని లోకేశ్... ఇచ్చిన స్ఫూర్తితోనే ముందుకు వెలుతున్నాం. తెలుగుదేశం అధికారంలోకి వస్తే రాష్ట్రానికి, యువతకి మంచి జరుగుతుందని లోకేశ్ పట్ల అంకిత భావంతో మన రాష్ట్రం కోసం, మన కోసం వచ్చిన మనిషికి అండగా నిలవాలని యువగళం పాదయాత్రలో భాగస్వాములం అయ్యాం అంటున్నారు వలంటీర్లు. ఎర్రని ఎండలో సమయంలోనూ, కాళ్లు బొబ్బలెక్కినా లోకేశ్ అలసిపోకుండా జనంతో ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలు వింటూ నడుస్తుంటే మాకూ అలసట తెలియడంలేదని, అందు కోసం మేమెంత కష్ట పడినా పర్వాలేదు లోకేశ్ సార్ కష్టం ముందు మా కష్టం ఏంతని, మాకు రాష్ట్ర భవిష్యత్ మా కళ్లముందు కనిపిస్తుండటంతో మరింత ఉత్సాహంగా మిగిలిన 200 రోజులు కూడా అదే విధంగా కష్టపడుతూ లోకేశ్‌కి రక్షణ కవచంగా నిలుస్తాం అంటున్నారు.

### గుమాస్తా, గుమస్తాగా వుండాలి?

ఐటీ శాఖ నోటీసులు ఇవ్వడం అంశంపై చంద్రబాబు ఎందుకు నోరు విప్పడం లేదని ప్రభుత్వం సలహాదారు సజ్జల ప్రశ్నించారు. చంద్రబాబును అసలు సజ్జల ఎవ్వరు? సలహా దారుడిగా ప్రభుత్వం వద్ద జీతం తీసుకొంటున్న ఒక ఉద్యోగి మాత్రమే. సజ్జల ఎన్నడూ ప్రజలతో ఎన్నుకోబడలేదు. పేపరు ఆఫీసులో గుమస్తాగా పనిచేస్తున్న సజ్జలను, ప్రభుత్వంలో గుమస్తాగా నియమించుకొన్నది జగన్‌రెడ్డి ప్రభుత్వం. అటువంటి సజ్జలకు చంద్రబాబును ప్రశ్నించడానికి ఉన్న అర్హతలేమిటి? ప్రభుత్వం వద్ద జీతాలు పొందుతూ చంద్రబాబుపై విమర్శలు చేస్తున్నారు కొందరు మరుగుజ్జులు. ప్రభుత్వం జీతం తీసుకుంటు ప్రతిపక్షనాయకుడిని విమర్శించడం ఏమిటి? ముందు సీబీఐ నిగ్గు తేల్చిన రూ.43 వేలకోట్ల ప్రజాధనం దోపిడికి సమాదానం చెప్పాలి సజ్జల. ఇసుక దోపిడిలో జరిగిన రూ.40 వేల కోట్ల కుంభకోణం చంద్రబాబు బయట పెట్టడంతో సమాదానం లేక, దిక్కుతోచక దిక్కుమాలిన ఆరోపణలు చేస్తున్నారు. కావునా గుమస్తాగా వున్న సజ్జల గుమస్తాగానే ఉంటే మంచిది. చంద్రబాబుపై విమర్శలు చేసేటంతటి గొప్ప నాయకుడా సజ్జలా? పెద్ద రాజకీయనాయకుడిగా చంద్రబాబుపై మాటి,మాటికి విషం కక్కుతున్నారు. ప్రతి పనిలోనూ చంద్రబాబుకు అడ్డగోలుగా ముడుపులు ముట్టాయని ఈ పత్రిత్తు సలహాదారుడు ఆరోపించారు. మరి ముడుపులు ముడితే నాలుగున్నరేళ్లుగా చర్య తీసుకోకుండగా ఏ గుడ్డి గుర్రాలకు పళ్ళు తోముతున్నారు? మరొక పోటుగాడు చంద్రబాబు హామీలు నమ్మేదెలా అంటూ వ్యాసం రాశారు. చంద్రబాబు హామీలు నమ్మేదెలా అని ఒక జర్నలిస్టుగా ప్రశ్నిస్తున్నాను అని వ్యాసం రాసిన ఆయన కింద ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా చెప్పుకొ న్నారు. ప్రెస్ అకాడమీ చేయాల్సిన పని చంద్రబాబును ప్రశ్నించడం కాదని తెలియదా? జర్నలిస్టుల హక్కులు కాపాడటానికా ప్రెస్ అకాడమీ ఛైర్మన్ పదవినా? లేక చంద్రబాబుని ప్రశ్నించడానికా? సమాదానం చెప్పాలి. చంద్రబాబుని ప్రశ్నించడానికి అయితే వైసీపీ కండువా కప్పుకోవాలి. ఈయన పెద్ద మేధావి. ఇటువంటి మేధావులు అనాడు వుంటే రాముడు కాదు రావణాసురుడే మంచివాడని వాదించేవారు... మద్దతుగా నిలిచేవారు. జగన్‌రెడ్డి ఇచ్చిన హామీలను ముందు నిలదీయాలి ఈ జర్నలిస్టు పెద్ద మనిషి. మద్య నిషేదం అమలు చేస్తానని చెప్పి మహిళను మోసం చేసి అధికారంలోకి వచ్చిన జగన్‌ని మద్య నిషేదం అమలు చెయ్యమని ప్రశ్నించే ధైర్యం వుందా? ప్రత్యేక హోదా సాధిస్తానని, పరిశ్రమలు తెస్తానని డాంభికాలు పలికి యువతను మోసం చేసిన జగన్‌రెడ్డిని ప్రత్యేక హోదా ఎందుకు తేలేదని ప్రశ్నించే ధైర్యం ఈ జర్నలిస్టుకి వుందా? 45 ఏళ్ళు నిండిన మహిళలకు పింఛన్లు ఇస్తానని అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డిని 45 ఏళ్ళు నిండిన మహిళలకు పింఛన్లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించే ధైర్యం వుందా ఈ జర్నలిస్టుకు? ఇలా గత ఎన్నికల ముందు అమలు చేయకుండా అమలు చేసినట్లు బుకాయిస్తున్న జగన్‌రెడ్డిని మిగిలిన హామీలు అమలు చేయలేదని అడిగే ధైర్యం వుందా ఈ జర్నలిస్టుకి సమాదానం చెప్పాలి.

## టీడీపీ అధికారంలోకి వస్తే అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభిస్తాం

- విజయవాడలో మొబైల్ క్యాంటీన్ వద్ద పేదలకు భోజనం అందించిన బొండా ఉమా




విజయవాడ (చైతన్యరథం): కేశినేని శివనాథ్ సౌజన్యంతో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, సెంట్రల్ మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మొబైల్ అన్న క్యాంటీన్ వద్ద సోమవారం పేదలకు బొండా ఉమా స్వయంగా పేదలకు భోజనం అందజేశారు. గత కొన్ని రోజులుగా కేశినేని ఫౌండేషన్ వారిచే నడపబడుతున్న మొబైల్ అన్నా క్యాంటీన్ ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు ఆకలి తీరుస్తున్నదని, సెంట్రల్ నియోజకవర్గంలో పేదలు నివశిస్తున్న ప్రతివాడకు వెళ్లి ఈ మొబైల్ అన్నా క్యాంటీన్ సేవలు అందిస్తుందని తెలిపారు. చిరువ్యాపారులు, వలసకార్మికులు భోజనానికి ఎక్కువ ఖర్చు పెట్టకూడదనే ఉద్దేశంతో మంచి శుభ్రమైన రుచికరమైన అహారాన్ని అందిస్తున్నామని గురునానక్ కాలనీలో సెంట్రల్ కిచెన్ ఏర్పాటు చేసి విజయవాడ నగరంలోని మూడు నియోజకవర్గాల్లో మొబైల్ క్యాంటీన్ ద్వారా ఆహారం సరఫరా చేస్తున్నామని తెలిపారు. అన్నా క్యాంటీన్ ను సెంట్రల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసి 62వ డివిజన్ ప్రకాష్ నగర్, రైతు బజార్ వద్ద నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని బొండా ఉమా పేర్కొన్నారు. రాబోయేది టీడీపీ ప్రభుత్వమేనని తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా పేదల కోసం అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పైడి శ్రీను,ఘంటా కృష్ణమోహన్, తొట్టెంపూడి ఉదయ్ శెంకర్, శ్రీకాంత్,రౌతు మంగరాజు,రవనమ్మ,వరలక్ష్మి, లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో జగనన్న విద్యుత్ కోతల పథకం అమలు

- వారానికో పవర్ హాలిడే పెట్టి నడ్డి విరుస్తున్న వైసీపీ ప్రభుత్వం
- లక్షల మందికి ఉపాధి కల్పించే ఆలోచనే లేని ప్రభుత్వం
- 9 గంటలు కూడా సక్రమంగా పవర్ ఇవ్వడం లేదు
- ప్రభుత్వంపై మండిపడ్డ టీడీపీ నేత గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం (చైతన్యరథం) : రాష్ట్రంలో విద్యుత్ కోతలపై మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో విరుచు కుపడ్డారు. రాష్ట్రంలో జగనన్న విద్యుత్ కోతల పథకం అమలు వుతోందని, ఇక పరిశ్రమలకు కూడా కష్టకాలం వచ్చే సిందంటూ వ్యాఖ్యలు చేశారు. ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగనన్న విద్యుత్ కోతల పథకం అమలు... ఇక పరిశ్ర మలకు కూడా కష్టకాలం వచ్చేసింది... ద్యుత్ సరఫరాలో భారీ కోతలు విధిస్తూ పరిశ్రమలకు వినియోగ గడువు నిర్ణయించడంతో పాటు వారానికో రోజు పవర్ హాలిడే ప్రకటించి పరిశ్రమల నడ్డి విరుస్తున్నారు. ఏపీలో పరిశ్రమలపై నాలుగు న్నారేళ్లగా పిడుగులు పడుతూనే ఉన్నాయి. పరిశ్రమలు అంటే వైసీపీ ప్రభుత్వానికి డబ్బులు కట్టే సంస్థలుగానే చూస్తున్నారు కానీ.. అవి కొన్ని లక్షల మందికి ఉపాధి కల్పిస్తు న్నాయని వాటిని కాపాడుకుందా మనే ఆలోచన ఎప్పుడూ చేయలేదు.... కరెంట్ చార్జీలను ఇష్టం వచ్చినట్లుగా పెంచడంతో ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమలు దాదాపుగా మూతబడ్డాయి. ఇప్పుడు ఇతర పరిశ్రమల కూ కరెంట్ కోతలతో అదే పరిస్థితిని తీసుకొసు న్నారు. కష్టకాలంలో సహజంగా పరిశ్రమలకు ఏప్రిల్, మే నెలల్లో పవర్ హాలిడే ప్రకటిస్తారు. కానీ సెప్టెంబరు తొలివారంలోనే ఈ విధానాన్ని అమలు చేయడం వైసీపీ ప్రభుత్వ చేతకాని అసమర్థ పాలనకు ఇది ఒక మచ్చుతునక... ఇప్పుడే ఇలాంటి పరిస్థితి ఉంటే భవిష్యత్తులో ఇంకా ఎలాంటి దారుణమైన పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తోంది జగన్మోహన్ రెడ్డి. మీరు అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై వేల కోట్ల భారం వేశారు... రైతులకు పంట చేతికి వచ్చే సమయానికి విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు... రైతులకు కనీసం ఇస్తానన్న 9 గంటల కరెంటు కూడా సక్రమంగా ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు అంటూ మండిపడ్డారు.

# బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాలు

## పేద ప్రజల సంక్షేమం,అభివృద్ధికి "బాబు ష్యూరిటీ : గోరంట్ల



రాజమండ్రి (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ ఎప్పుడు పేద వారి సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేస్తుందని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. కడియం గ్రామంలో "బాబు ష్యూరిటీ భవిష్యత్ కు గ్యారెంటీ" కార్యక్రమం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి,కడియం ఎంపీపీ వెలుగుబంటి సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో పొలిటికల్ కోర్సులు చదివిన విద్యార్థునిలచే, ఐటీడీపీ సభ్యుల సహకారంతో వినూత్నంగా ప్రారంభించిన కార్యక్రమంలో రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోరంట్ల విద్యార్థునిలచే కలిసి ప్రతి ఇంటింటికి తిరిగి మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాలును ప్రజలుకు వివరిస్తూ బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్ ను వారికి అందజేశారు.

ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం,వారి ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేస్తుందని, మహానాడు సందర్భంగా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టో "భవిష్యత్తుకు గ్యారెంటీ " సూపర్ సిక్స్ లో భాగంగా మహాశక్తి పథకం వివరించారు. ఇలా అన్ని వర్గాల కోసం ఆలోచించి తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టో ప్రకటించిందని, దసరా నాటికి పూర్తి మేనిఫెస్టోను విడుదల చేస్తారని గోరంట్ల అన్నారు.

వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల వారికి ఎటువంటి నిబంధనలు లేకుండా పథకాలు అందజేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్ నేడు వివిధ రకాల కోతలతో సగం మంది లబ్దిదారులకు పథకాలు నిలిపివేశారని గోరంట్ల మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎటువంటి నిబంధనలు కోతలు లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందజేస్తామని గోరంట్ల అన్నారు.

ఈ కార్యక్రమంలో కడియం మండల టీడీపీ అధ్యక్షులు వెలుగుబంటి రఘురామ్,వనుం సూరిబాబు,పుట్టా అనురాధ,పొన్నగంటి శంకర్, చిలుకూరి వెంకటేశ్వరావు,తోట పోసి,తోట శ్రీను,కదలి వాసు మందపల్లి రత్నరాజు,రోహిత్, ఐటిడిపి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి భవిష్యత్తుకు గ్యారంటీ కరపత్రాల పంపిణీ : బీసీ జనార్దన్ రెడ్డి



గుళ్ళదుర్తి (చైతన్యరథం) : కోయిలకుంట్ల మండలం గుళ్ళదుర్తి గ్రామంలో " భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో బనగానపల్లె నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి టీడీపీ నాయకులు పాల్గొన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ హామీలుగా ఇస్తున్న పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి "ఇంటింటికి తెలుగుదేశం " కరపత్రాలను ఇచ్చి వారికి వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బీసీ జనార్దన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంగిడి గ్రామంలో భవిష్యత్తు గ్యారంటీ ప్రోగ్రామ్



పంగిడి (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా కొవ్వూరు నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి కంఠమణి రామకృష్ణారావు ఆధ్వర్యంలో పంగిడి గ్రామంలో టిడిపి హామీ ఇచ్చిన పథకాల గురించి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల్లో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పంగిడి టీడీపీ సీనియర్ నాయకులు పొట్రూ సిద్ధూగారు,పొట్రూ కృష్ణ మోహన్ ,మండలతెలుగు యువత అధ్యక్షులు జన్నా బాలకృష్ణ, యూనిట్ ఇంచార్జి పాలడుగుల శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగుతున్న "మహాశక్తి" ప్రచార కార్యక్రమం

నల్లమిల్లి (చైతన్యరథం): తూర్పుగోదావరి జిల్లా రంగంపేట మండలం నల్లమిల్లి గ్రామంలో మహానాడు సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ



అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టో "భవిష్యత్తుకు గ్యారెంటీ" సూపర్ సిక్స్ లో భాగంగా మహిళలకు సింహ భాగం "మహాశక్తి" ప్రచార కార్యక్రమం ఇంటిఇంటికి వెళ్ళి వారికి కలిగే లబ్దిని వివరిస్తూ, రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి నియోజకవర్గ తెలుగు మహిళ నాయకురాళ్ళు, రంగంపేట మండల నాయకులు,నల్లమిల్లి గ్రామ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు సూర్యకుమారి, తూర్పుగోదావరి జిల్లా తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు శేషారత్నం,రాష్ట్ర అంగన్వాడీ -డ్వాక్రా సాధికార కార్యనిర్వాహక కార్యదర్శి సుభాషిణి,రాష్ట్ర అంగన్వాడీ -డ్వాక్రా సాధికార కమిటీ కార్యనిర్వహక కార్యదర్శి మల్లీశ్వరి,అనపర్తి నియోజకవర్గ తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు సిరసపల్లి లక్ష్మీ,పెదపూడి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు సత్యవతి,అనపర్తి మండల పార్టీ తెలుగు మహిళా అధ్యక్షురాలు గౌతమి, అనపర్తి నియోజకవర్గ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి సుభాషిణి, అనపర్తి నియోజకవర్గ నాయకురాళ్ళు, మహిళ కార్యకర్తల పాల్గొన్నారు.

## మాలేపాటి ఆధ్వర్యంలో "బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ"



కావలి (చైతన్యరథం): నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడుఆధ్వర్యంలో "బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం కావలి రూరల్ మండలం, అనేమడుగు పంచాయతీలోని ఆకుతోట గిరిజన కాలనీ నందు ఘనంగా నిర్వహించారు. కాలనీలోని పోలేరమ్మ దేవాలయం వద్ద ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి స్థానికులతో మాలేపాటి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే తమ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు.

## బడుగు బలహీన వర్గాలకు వైద్య విద్య దూరం చేస్తున్న ప్రభుత్వం

**- ఎంబిబిఎస్ సీట్లను అమ్ముకోవలనే నిర్ణయాన్ని జగన్ వెంటనే విరమించుకోవాలి**



**ఒంగోలు (చైతన్యరథం):** బడుగు బలహీన వర్గాలకు వైద్యవిద్య అందకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ప్రభుత్వ వైద్య కళాశాలలో సీట్లను అమ్ముకోవడం ద్వారా బడుగు బలహీన వర్గాలకు వైద్య విద్యను దూరం చేస్తున్నారని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు నందికనుమ బ్రహ్మయ్య ధ్వజమెత్తారు. ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాలకు వైద్య విద్యను దూరం చేస్తున్న విధానాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని కోరుతూ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఆర్ శ్రీనివాసులకు స్పందన హాల్ నందు బీసీ నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సెల్ నాయకులు మాట్లాడుతూ నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీ అంటూ మోసపూరిత మాటలు చెప్పే జగన్ రెడ్డి ఆచరణలో వారందరికీ వైద్య విద్యను దూరం చేశారని విమర్శించారు. ప్రభుత్వ ఎంబీబీఎస్ సీట్లు అమ్ముకుంటూ పేద విద్యార్థుల వైద్య విద్య కలను చిదిమేశాడని, రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా సర్కారీ కాలేజీల్లో మెడికల్ సీట్ల అమ్మకం ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీలకు తేడా లేకుండా చేసిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుందని ఎద్దేవాచేశారు.

## మా ఏకైక ధ్యేయం, ఆశయం ఒక్కటే..! అదే మా కోటపాడు గ్రామం రోడ్డు ఏర్పాటు

**ఆత్మకూరు (చైతన్యరథం) :** ఆర్డీఓ కార్యాలయం నందు ఎస్ పీ ఎస్ నెల్లూరు జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్, ఐఏఎస్ కి ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయం నందు జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం నందు అర్జీ మేరకు తమ గ్రామానికి రోడ్డు నిర్మాణం పై గత నెల నెల్లూరు కలెక్టర్ కార్యాలయం అర్జీ సమర్పించగా, ప్రతిస్పందన కరువయ్యేసరికి పైసమస్యతో పాటు, మరో సమస్య అయిన మా గ్రామ



బోగ్గేరు నుండి అక్రమ ఇసుక రవాణాపై మరో అర్జీ సమర్పించ దమైనది.

## మెడికల్ సీట్ల అమ్మకంపై ఫిర్యాదు



**శ్రీకాకుళం (చైతన్యరథం):** రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలోని ఎంబీబీఎస్ సీట్ల అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ శ్రీకాకుళం నగర్ కార్పొరేషన్ పరిధిలో గల స్థానిక జిల్లా పరిషత్ స్పందన కార్యక్రమంలో సోమవారం టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. విద్యా పథకాల్లో బిసి,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు జరుగుతున్న అన్యాయంపై జిల్లా కలెక్టర్ కి శ్రీకాకుళం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ గుండ లక్ష్మీదేవి రిప్రజెంటేషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అధ్యక్షులు కలగ జగదీష్,నగర్ బీసీ అధ్యక్షులు ఉంగటి రమణ,నగర్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదారపు వెంకటేష్,జిల్లా బీసీ సోషల్ మీడియా బుక్క యుగంధర్,ప్రధాన కార్యదర్శి చిట్టి భూషణం, దుమ్ము అశోక్, జలగడుగుల జగన్,రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రమణ మాదిగ,రాష్ట్ర జంగం సంగం సాధికార సభ్యులు విభూది సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేటలో టీడీపీ బీసీ నేతల ఆందోళన



నరసరావుపేట (చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రభుత్వం మెడికల్ కాలేజీలోని ఎంబిబిఎస్ సీట్లను అమ్మకానికి పెట్టడం విద్యా పథకాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు జరుగుతున్న అన్యాయంపై పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెమొరాండాన్ని సమర్పించిన పల్నాడు జిల్లా బీసీ విభాగం నేతలు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ బీసీసెల్ అధ్యక్షులు తిరుమలకొండ నరసింహరావు, ప్రధాన కార్యదర్శి దమ్మాటి మల్లికార్జున, పల్నాడు జిల్లా టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి కొర్నెపాటి సంజీవరావు, మదక ప్రసాద్, కొండపల్లి పెద్దకోటయ్య, డి.శ్రీనివాసరావు, జి.సత్యనారాయణ, డి.అంకమ్మ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరంలో టీడీపీ నేతల ఆందోళన



విజయనగరం (చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలోని ఎంబీబీఎస్ సీట్లు అమ్మకానికి పెట్టడాన్ని నిరసిస్తూ విజయనగరం పార్లమెంటు టీడీపీ బీసీ విభాగం అధ్యక్షుడు గురువాన నారాయణరావు ఆధ్వర్యంలో సోమవారం విజయనగరం జిల్లా కలెక్టర్‌కి టీడీపీ బీసీ విభాగం తరపున వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి విజయనగరం పార్లమెంటు జోన్1 కోఆర్డినేటర్ రాష్ట్ర టీడీపీ బీసీ ఉపాధ్యక్షుడు పూతి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం పరువు తీస్తున్న జగన్ అవినీతి పాలన

- వైసీపీ హయాంలో ప్రజలకు మిగిలింది చిమ్మచీకట్లే
- మండిపడ్డ మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట (చైతన్యరథం): దేశంలోనే అవినీతి చక్రవర్తిగా నిలుస్తోన్న సీఎం జగన్ చివరకు వైద్య విద్య సీట్లను వదిలి పెట్టలేదని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపంచారు. రాష్ట్రంలో దుమారం రేపుతున్న పీజీ వైద్య నకిలీ సీట్ల ప్రవేశాలపై తక్షణం ముఖ్యమంత్రి కార్యాలయం స్పందించాలని, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. శాంతిరామ్ వైద్యకళాశాల యాజమాన్యం దొంగ ఎల్‌వోపీలను తీసుకొచ్చి ఇస్తే... వాటి ఆధారంగా వైఎస్సార్ వైద్య విశ్వవిద్యాలయం అధికారులు ఎలా కౌన్సెలింగ్ నిర్వహించారని ప్రత్తిపాటి ప్రశ్నించారు. అధికారులు నిద్రపోతున్నారా? లేక తాడేపల్లి ప్యాలెస్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకే ఇదంతా చేశారా? అన్నది నిగ్గు తేల్చాలని అన్నారు. అదే సమయంలో ఇటీవల శాంతిరామ్ వైద్య కళాశాల యజమాని వైసీపీలో చేరిక వెనుక అసలు గుట్టును ప్రజల ముందు ఉంచితే బావుంటుందని సీఎం జగన్‌కు



ఆయన హితవు పలికారు.

నమ్మి ఓట్లేసిన ప్రజలకు జగన్ నాలుగేళ్ల పాలన చిమ్మచీకట్లే మిగిల్చింది అని మండిపడ్డారు. జగన్ చేతగాని, కనీస ముందు జాగ్రత్తల్లేని పాలనకు రాష్ట్రంలో ఎడాపెడా విధిస్తున్న కరెంట్ కోతలే నిదర్శనం అని ధ్వజమెత్తారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక అన్ని హాలిడేలే ఇస్తున్నారని.. పవర్ హాలిడే, క్రాప్ హాలిడే.. ఇలా ఎన్నో హాలిడేలు ప్రకటిస్తున్నారని.. చివరికి జగన్ పాలనలో ప్రజలకు మిగిలింది చిమ్మచీకట్లేనని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. త్వరలో రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలు కూడా బిజినెస్ హాలిడే ప్రకటించే అవకాశం లేకపోలేదని పేర్కొన్నారు. ఒక్కసారి పవర్ ఇవ్వండి..

తన పవర్ ఏమిటో చూపిస్తానని జగన్ చెప్పారని.. ఒక్కసారి పవర్ ఇచ్చినందుకే వరుసగా రెండేళ్లు పవర్ హాలిడే ప్రకటించారని ఎద్దేవా చేశారు. వైసీపీ అరాచకంతో అసలే పెట్టుబడులు రావడం లేదని.. తాజాగా ప్రభుత్వ నిర్ణయంతో పరిశ్రమల యాజమాన్యాలతో పాటు కార్మికులు తీవ్రంగా నష్టపోతారని అభిప్రాయపడ్డారు. ఉపాధి అవకాశాలు దెబ్బతిని ఎంతోమంది కార్మికులు రోడ్డునపడ్డారని విమర్శించారు. వైసీపీ అసమర్థ పాలన, అనాలోచిత నిర్ణయాలతో మళ్లీ 2014 ముందు నాటి పరిస్థితులు పునరావృతమయ్యే అవకాశం కనిపిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. విద్యుత్ కోసం రోడ్లు ఎక్కి ధర్నాలు చేయాల్సిన దుస్థితి తెచ్చారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో విద్యుత్ సంస్థలు దివాలా తీసే పరిస్థితి ఏర్పడిందన్నారు. జగన్ పాలనలో సంక్షేమం మూరెడు, విద్యుత్ బిల్లులు బారెడు అన్నట్లుగా పరిస్థితి తయారైందని ఆరోపించారు.

## చల్లాను పోలీసుల ముందు హాజరు పరిచిన టీడీపీ నాయకులు



పుట్టపర్తి (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు యుద్ధభేరి రాయలసీమ ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమంలో భాగంగా పుంగనూరులో వైసీపీ మూకల గొడవల్లో అక్రమ కేసులకు గురైన చల్లా రామచంద్రారెడ్డిని పోలీసుల ముందు హాజరు పరిచిన శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ పుట్టపర్తి నియోజకవర్గం, మాజీ పల్లె రఘునాథ్ రెడ్డి, మరియు సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బి.కె పార్థసారధి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డి, చిత్తూరు జిల్లా సీనియర్ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మెడికల్ సీట్లు అమ్ముకోవడం దారుణం

- సత్యసాయి జిల్లా కలెక్టర్‌కి మెమోరాండం సమర్పించిన టీడీపీ బీసీ సెల్ సభ్యులు




పుట్టపర్తి ( చైతన్యరథం) : రాష్ట్రంలోని మెడికల్ కాలేజుల్లోని ఎంబీబీస్ సీట్లు అమ్మకానికి పెట్టడం విద్య పథకాల్లో బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీలకు జరుగుతున్న అన్యాయంపై తెలుగుదేశం రాష్ట్ర బీసీ సెల్ ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్‌కి మెమోరాండం ఇవ్వడం జరిగిందని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ సభ్యులు అన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన మెడికల్ కాలేజీల్లోని మెడికల్ సీట్లను అమ్మకానికి పెడుతూ తీసుకున్న నిర్ణయం అత్యంత దుర్మార్గమైనది. కన్వీనర్ కోటలో 50 శాతం సీట్లు,35 శాతం సెల్ఫ్ ఫైనాన్సింగ్ విధానంలో,ఎన్ఆర్ఐ కోటలో మిగిలిన 15 శాతం సీట్లు భర్తీ చేసేందుకు సిద్ధపడటం బాధకరం, ఈ నిర్ణయంతో నష్టపోయేది బడుగుబలహీన వర్గాలే, మొత్తం కొత్త కాలేజుల్లో 160 సీట్లను బడుగు బలహీన వర్గాల వారికి దూరం చేయడం అత్యంత దుర్మార్గం..దమాషా పద్దతి ప్రకారం సీట్లను పొందేలా చూడాలని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ తరపున కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కుంటిమద్ది రంగయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్,జిల్లా కోర్డినేటర్, అడ్వకేట్ దాసరి శ్రీధర్,శివయ్య, ఈ.శంకర్,కెన్.పార్థసారథి, నీళ్ల రమణ గౌడ్,సూర్య నారాయణ ఆచారి,శ్రీరాములు,అంబులెన్స్ రమేష్,ఆగిశం భరత్ పాల్గొన్నారు.

## డోన్‌లో కుటుంబసాధికార సారధుల కమిటీ సమావేశం

డోన్ (చైతన్యరథం) : పట్టణంలో తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం, కుటుంబ సాధికార సారదుల కమిటీ సమావేశం విషయం పై డోన్ మండలం క్లస్టర్ యూనిట్ బూత్ ఇంచార్జులకు డోన్ మండలం టీడీపీ అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ హాజరయ్యారు.



ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, క్లస్టర్ ఇంచార్జ్ గోవిందు, డోన్ మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి ఎల్‌బిసి శ్రీరాములు, తెలుగు యువతకమిటీ నాయకులు కమలాపురం రామేష్, యూనిట్ ఇంచార్జులు, బూత్ ఇంచార్జులు పాల్గొన్నారు.

## చింతలపూడి ఆర్థిక సహాయంతో జైపూర్ లెగ్ ను అందచేసిన టీడీపీ నేతలు

నల్లమిల్లి (చైతన్యరథం): రంగంపేట మండలం నల్లమిల్లిలో నెల్లి వెంకటరావుకి ఇటీవల కుడి కాలు తొలగించడం జరిగింది. వారికి తూర్పుగోదావరి జిల్లా టీఎన్‌టీయూసీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతలపూడి పోతురాజు ఆర్థిక సహాయంతో జైపూర్ లెగ్ ను అందచేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామాకృష్ణారెడ్డి, చింతలపూడి పోతురాజు,గ్రామ శాఖ అధ్యక్షులు గోవిందు, పడాల దుర్గారావు,మట్టా శీను, వెంకటరమణ, శివయ్య, నగేష్, వీరబాబు,శ్రీను, లచ్చయ్య, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## కందుకూరులో వైసీపీ అవినీతి హద్దులు దాటింది

- సాక్ష్యాధారాలతో అన్నీ బయటపెడతాం
- అక్రమ కేసులకు భయపడేదే లేదు
- ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ మాది
- ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు (చైతన్యరథం): నియోజకవర్గంలో శాసనసభ్యులు మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అవినీతికి అంతులేకుండా పోయిందని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీపై కందుకూరులోని టీడీపీ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ లు, యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ లెవెల్ ఏజెంట్లు శిక్షణకు హాజరయ్యారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో నాలుగేళ్లుగా అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని, ప్రస్తుతం అరకొరగా జరుగుతున్న పనుల్లో వైసిపి నేతలు భారీగా అవినీతికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఒకపక్క ఇసుక, మట్టి దోచుకుంటూ.. మరోవైపు రోడ్ల పనులను నాసిరకంగా చేస్తూ అందినకాడికి దోచుకుంటున్నారని ఆరోపించారు. వైసిపి నేతల అక్రమాలను ఇప్పటికే సాక్షాధారాలతో సహా బయటపెట్టామని, ఇకనుంచి వారి బాగోతాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రజలకు విస్తృతంగా తెలియజేస్తామని అన్నారు. ఇటీవల కొత్తగా పింఛన్లు మంజూరు కాగా, తమకు అనుకూలంగా ఉండే పని అయితేనే పింఛన్లు ఇస్తామంటూ బెదిరిస్తున్నారని నాగేశ్వరరావు తెలిపారు. సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టిన వారిని వైసిపి నేతలు బెదిరిస్తున్నారని అన్నారు. అలాగే ఇటీవల పంచాయతీ ఉప ఎన్నికల సందర్భంగా చిన్న పవనిలో టిడిపి నేతలపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయించారని తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాలతోనే ఇలాంటివి జరుగుతున్నాయని, అలాంటి బెదిరింపులకు, అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని నాగేశ్వరరావు తేల్చి చెప్పారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రారంభించారని, ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకుడు, కార్యకర్త ఇంటింటికి తిరిగి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాగేశ్వరరావు సూచించారు. ఇంటింటికి వెళ్లి సేకరించిన వివరాలను ఎప్పటికప్పుడు పార్టీ పోర్టల్ లో నమోదు చేయాలన్నారు.

పార్టీ కోసం కష్టపడిన పోల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులకు, రాబోయే ప్రభుత్వంలో తగిన గుర్తింపు, ప్రతిఫలం ఉంటుందని నాగేశ్వరరావు భరోసా ఇచ్చారు. ఐ టి డి పి జిల్లా అధ్యక్షుడు షేక్ రసూల్, ట్రైనర్ ప్రశాంత్, నియోజకవర్గ ఐటీడీపీ కోఆర్డినేటర్ షేక్ మున్నా కార్యక్రమం పై అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో కందుకూరు పట్టణ, మండల పార్టీల అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నార్నే రోశయ్య, జనిగర్ల నాగరాజు, వేముల గోపాల్ రావు, మాదాల లక్ష్మీ నరసింహం, పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ నాదెళ్ల వెంకట సుబ్బారావు, క్లస్టర్ ఇంచార్జ్ లు కాకుమాని హర్ష, ఘట్టమనేని లక్ష్మీ నరసింహం, బొద్దులూరి కొండలరావు, గొంది నర్సింగరావు, చిలకపాటి మధు, వడ్డేళ్ల రవిచంద్ర, ఉమ్మనేని సుబ్బారావు, బెల్లం కృష్ణమోహన్, పోలుబోయిన శ్రీను, సుదర్శి శ్రీనివాసులు, రాష్ట్ర కమిటీ నాయకులు షేక్ రఫీ, చదలవాడ కొండయ్య, కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తదితరులు పాల్గొన్నారు.



# బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాలు

## ప్రజల భరోసాకే 'భవిష్యత్ గ్యారెంటీ

**- 22వ రోజు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం) : రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకే 'భవిష్యత్ గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. టీడీపీ నగర అధ్యక్షుడు రెడ్డి మణేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా సంయుక్త పర్యవేక్షణలో, 15వ డివిజన్ ప్రెసిడెంట్ కొదమళ్ల శ్రీనివాస్, నగర ట్రేడర్స్ సెల్ అధ్యక్షులు రామినీడి మస్తాన్ చౌదరి తదితరుల ఆధ్వర్యంలో 15వ డివిజన్లో భవిష్యత్తుకు గ్యారెంటీ - ఆదిరెడ్డితో అడుగేద్దాం 22వ రోజు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన డివిజన్లోని ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలు అడిగితెలుసుకున్నారు. మినీ మ్యానిఫెస్టో, మహా శక్తి కరపత్రాలు అందచేసి టీడీపీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ.. జగన్ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని మరిచి టీడీపీ నాయకులపై దాడులు, అరెస్టులు, భవనాల కూల్చివేతలు, ప్రశ్నించే వారిని అరెస్టు చేయించడం వంటి కార్యక్రమాలను చేస్తోందని మండిపడ్డారు. వైసీపీ సర్కార్ నిరంకుశ పాలన సాగిస్తూ ప్రజల జేబులను గుల్ల చేస్తోందని మండిపడ్డారు. విద్యుత్ చార్జీలు, ఆస్తి పన్నులు, ఆర్టీసీ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోందన్నారు. వైసీపీ నేతల కనుసన్నల్లో ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని ఆరోపించారు. వేళాపాళా లేని విద్యుత్ కోతలు, సాగునీటి సమస్యలతో ప్రజలు రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యి ప్రజలకు సుపరిపాలన అందిస్తారని ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ టీడీపీ నాయకులు నీలాపు వెంకటేశ్వరరావు, నేరేడుమిల్లి సుశీల, ఒరిగేటి మందిర, ఎల్ శివకుమార్, ముత్యాలమురళి, జయమ్మ, విక్కీ, రాజా రామ్, కుమారి, లార్డ్ వెంకటేశ్వర, టీడీపీ రాష్ట్ర కమిటీ నాయకులు, నగర కమిటీ సభ్యులు, వివిధ కమిటి సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు చేసి భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రారంభించిన మారెడ్డి



వేముల (చైతన్యరథం) : "బి.టెక్ రవితో అడుగేద్దాం" కార్యక్రమం ప్రారంభించడానికి మారెడ్డి కుటుంబ సభ్యుల కుల దైవమైన వేముల మండలం, నల్లచెరుపల్లి, నారెపల్లి గ్రామాల మధ్య వెలసిన మోపూరి భైరవేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసి "భవిష్యత్తు గ్యారంటీ" కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మారెడ్డి లతా రెడ్డి ..మారెడ్డి జయ భరత్ రెడ్డి మరియు, మారెడ్డి జోగి రెడ్డి ప్రారంభించగా, తరువాత ఈ కార్యక్రమానికి ఉద్దేశించి, వేముల మండల నాయకులతో, కార్యకర్తలతో పాటు, నియోజకవర్గంలోని అన్ని మండలాల కన్వీనర్లుతో, పట్టణఅధ్యక్షులతో, అభిమానులతో భవిష్యత్తు కార్యాచరణపై ఉద్దేశించి ఇంచార్జ్ బి.టెక్ రవి , రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారథి రెడ్డి మాట్లాడారు.

## ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న బి వి జయనాగేశ్వరరెడ్డి

**- అగ్రహారంలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం**



గోనెగండ్ల (చైతన్యరథం) : గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే డా. బి.వి. జయనాగేశ్వరరెడ్డి అడిగి తెలుసుకున్నారు. జాతీయ టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గోనెగండ్ల మండలంలోని అగ్రహారం గ్రామంలో "బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం డా. బి.వి. జయనాగేశ్వరరెడ్డి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను గురించి అడిగి తెలుసుకుని గ్రామంలోని రైతులతో కలిసి సమావేశం నిర్వహించి వైసీపీ ప్రభుత్వంలో రైతులు ఎదుర్కొంటున్న యూరియా ధరలు, కల్తీ విత్తనాలు, పంట నష్ట పరిహారం, క్రాప్ ఇన్సూరెన్స్, సాగునీరు, గిట్టుబాటు ధరలు తదితర సమస్యలను గురించి అడిగి తెలుసుకుని, టీడీపీ అధికారంలోకి రాగానే రైతులకు చేయు మేలు గురించి గ్రామ రైతులకు డా బి వి జయనాగేశ్వర రెడ్డి వివరించారు.

## మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి : కోటంరెడ్డి

**- పడారు పల్లిలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం**



నెల్లూరు (చైతన్యరథం): రూరల్ నియోజకవర్గ పరిధిలోని 23వ డివిజన్, పడారుపల్లిలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాజీ మునిసిపల్ చైర్మెన్ తాళ్ళపాక అనురాధ మరియు నెల్లూరు గ్రంధాలయ మాజీ చైర్మన్ కిలారి వెంకటస్వామి నాయుడు పాల్గొన్నారు. ఏ కార్యక్రమం చేపట్టాలన్నా మహిళల ఆశీర్వాదం తీసుకొని ఆ కార్యక్రమాన్ని ప్రారంభించటం నాకు అలవాటని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు.
తెలుగుదేశం జెండా పట్టుకొని, సైకిల్ గుర్తుపై ఓటు వేయమని మీ ముందుకు వచ్చా, మీ అందరి ఆశీస్సులు ముఖ్యమంత్రిగా నారా చంద్ర బాబు నాయుడుకి, స్థానిక శాసనసభ్యుడిగా మీ ఆశీర్వాదం ఎల్లప్పుడు నాకు ఉండాలని ఆయన కోరారు.

సామాన్య, మధ్యతరగతి కుటుంబంలోనుంచి వచ్చినవాడిని, కష్టనష్టాలు చూసినవాడిని, నన్ను మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించండి అంటూ ప్రజల వద్దకు వెళ్లారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం గడిచిన 9 ఏళ్లుగా నిత్యం ప్రజల్లోనే ఉన్నా, పార్టీలకు అతీతంగా నన్ను గుండెల్లో పెట్టుకున్నారని ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 23వ డివిజన్ ఇంఛార్జ్ మేకల మధు, నన్నం శ్రీనివాసులు, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ జలదంకి సుధాకర్, క్లస్టర్ ఇంఛార్జ్ కనపర్తి గంగాధర్, కాకు మల్లికార్జున, నగళ్ల బాబూజీ, పులి మహేష్, రమణయ్య, దేవళ్ల చిన్న, దేవళ్ల వెంకటేశ్వర్లు, షేక్ ఉమర్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, చింతలపల్లి వెంకటేశ్వర్లు, ప్రసాద్, పాల వెంకట రమణయ్య, తరుణ్, షేక్ మంజన్, గజ్జల శివాచారి, సుధాకర్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రాప్తాడులో తెలుగు మహిళల మహాశక్తి చైతన్య యాత్ర



రాప్తాడు (చైతన్యరథం) : టీడీపీ మహానాడు వేదికగా రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు కలిగే లబ్ధి గురించి సోమవారం రాప్తాడు నియోజకవర్గం, ఆత్మకూరు మండలం, సనప పంచాయతీలో మహాశక్తి చైతన్య యాత్ర కార్యక్రమాన్ని తెలుగు మహిళలు చేపట్టారు. టీడీపీ ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేయాలని, పరిటాల సునీతను అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ, మండల నాయకులతో పాటు రాష్ట్ర మహిళా కార్యదర్శి లక్ష్మీదేవమ్మ, హిందూపురం పార్లమెంట్ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి రామసుబ్బమ్మ, పెద్ద లక్ష్మీదేవి, మంజుల, మాధవి, రామాంజనమ్మ, అనిత, అలివేలమ్మ, ధనలక్ష్మీ , చెన్నమ్మ , వరలక్ష్మీ, హేమలత , అక్కమ్మ , తదితరులు పాల్గొన్నారు.

## గుడ్డికాయలంకలో ప్రజావేదిక : ఎమ్మెల్యే అనగాని



గుడ్డికాయలంక (చైతన్యరథం) : భవిష్యత్తుకు గ్యారెంటీ - ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా రేపల్లె మండలం యూనిట్ -09, గుడ్డికాయలంక పంచాయతీలో బూత్ నెం-51,52 లో ప్రజావేదిక నిర్వహించి ముందస్తు మ్యానిఫెస్టోలో అంశాలను ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా పథకం రిజర్వేషన్లును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జ్ లు,మండల, గ్రామ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## భవిష్యత్తు షూరిటీ పథకాలను వివరించిన ఎమ్మెల్యే వేగుళ్ళ



కపిలేశ్వరపురం (చైతన్యరథం) : మండలంలో "భవిష్యత్తుకు గ్యారెంటీ -ఇది బాబు గ్యారంటీ" కార్యక్రమం తాతపూడి, కపిలేశ్వరపురం గ్రామాలలో జరిగినది. అనంతరం "మహాశక్తి" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమలలో శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట మహిళలు మరియు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ "భవిష్యత్తుకి గ్యారెంటీ - ఇది బాబు గ్యారంటీ" హామీ పత్రము అందజేసి వారికి మేనిఫెస్టో లో చెప్పిన పథకాలు గురించి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే బాబు ఇచ్చిన షూరిటీ ప్రకారం ఇంట్లో ఉన్న ఒక్కొక్కరికి ఎంత లబ్దిపొందుతారో లెక్కలు వేసి వాటి గురించి వివరించి చెప్పారు. అనంతరం "మహాశక్తి" కార్యక్రమ కరపత్రాలను ఇంటిఇంటికి తిరిగి తెలుగు మహిళలు, నాయకులు తిరుగుతూ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండపేట నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు విత్తనాల వాణి శ్రీదేవి, మహిళా సాధికారక కమిటీ సభ్యులు వలీ జాని, నక్కిరెడ్డి కనకవల్లి, వల్లూరి ఇందిరా రాణి, సుంకర కృష్ణవేణి, పైడిమళ్ళ మంజులా, వైట్ల సూర్యప్రభ, పి.సాయి కుమార్ ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## పేద మహిళల ఆర్థిక స్వావలంబనకు చంద్రబాబు చేయూత



చీరాల (చైతన్యరథం): పేదలను ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంబనకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహానాడులో ప్రకటించిన మ్యానిఫెస్టో చేయూత నిస్తుందని వేటపాలెం మండల టీడీపీ మహిళా అధ్యక్షురాలు యర్రా శివ నాగమల్లేశ్వరి, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ గుత్తి వెంకట శివయ్య, జంగిలి భాస్కర్‌లు వ్యాఖ్యానించారు. చీరాలలో ఎం.ఎం కొండయ్య ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా దేశాయిపేట ఐటిఐ కాలనీలో సర్టిఫికెట్స్ అందజేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడబిడ్డ నిధి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి తల్లికి ఏడాదికి రూ.15వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలుజేస్తామన్నారు. రాష్ట్రంలో యువతకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన అన్యాయాలపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన వస్తోందన్నారు.

# 12 అడుగుల గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ : ఢిల్లీలో గాంధీ స్మారకం ఉన్న రాజ్‌ఘాట్‌కు సమీపంలోనే గాంధీ దర్శన్ ఉంది. ఆ మ్యూజియంలో ఇవాళ వివిధ రకాల ఫోజుల్లో ఉన్న గాంధీ విగ్రహాలను కూడా ముర్ము ప్రారంభించారు. అందులో 12 అడుగుల జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఇవాళ రాజ్‌ఘాట్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవిష్కరించారు. యావత్ ప్రపంచాన్ని గాంధీజీ ఓ కుటుంబంలా భావించారన్నారు. ప్రపంచవ్యాప్తంగా సోదరభావాన్ని, సహకారాన్ని, శాంతిని ఇండియా కాంక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. మహాత్మా గాంధీ చూపిన మార్గంలోనే ప్రపంచ శాంతి లక్ష్యాన్ని చేరుకునే అవకాశం ఉందని ఆమె అన్నారు. జీ20 సమావేశాలకు హాజరవుతున్న నేతలు గాంధీ దర్శన్ విజిట్ చేసి, గాంధీజీ గురించి తెలుసుకుంటారని భావిస్తున్నట్లు ముర్ము తెలిపారు. గాంధీజీ ఓ వెలకట్టలేని బహుమతి అని, ఆయన పాటించిన ఆదర్శాలు, విలువలు ఈ ప్రపంచానికి మార్గదర్శకాలన్నారు. ఆఫ్రికా నేత నల్సన్ మండేలా, పౌరహక్కుల నేత మార్టిన్ లూథర్ కింగ్, మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా లాంటి వారు గాంధీ చూపిన అహింసా మార్గంలోనే నడిచారన్నారు.



## నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం



న్యూఢిల్లీ : పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో పార్టీ పార్లమెంటరీ వ్యూహ కమిటీ సమావేశాన్ని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్మన్ సోనియా గాంధీ మంగళవారం ఏర్పాటు చేశారు. పార్లమెంట్ ప్రత్యేక సెషన్‌ను ప్రభుత్వం నిర్వహిస్తుండటంతో ఈ సమావేశాల్లో లేవనెత్తాల్సిన అంశాలు, ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే అస్త్రశస్త్రాలను సిద్ధం చేసే క్రమంలో పార్లమెంటరీ వ్యూహ కమిటీ భేటీని సోనియా గాంధీ ఏర్పాటు చేశారని పార్టీ వర్గాలు తెలిపాయి. మరోవైపు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు విపక్ష ఇండియా కూటమి ఎంపీలతో సమావేశానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే పిలుపు ఇచ్చారు.

## అసోంలో విజృంభిస్తున్న ఆఫ్రికన్ స్వైన్ ఫీవర్



- కరెంట్ షాక్‌తో 1000 పందుల నిర్మూలన

గువాహటి: అసోంలో ఆఫ్రికన్ స్వైన్ ఫీవర్ విజృంభిస్తున్నది. లఖింపూర్ జిల్లాలో ఆఫ్రికన్ స్వైన్ ఫీవర్ కేసుల సంఖ్య వేగంగా పెరుగుతుదన్నది. ఈ నేపథ్యంలో ఈ స్వైన్ ఫీవర్ ఇతర జిల్లాలకు పాకకుండా కట్టడి చేయడం కోసం అధికారులు చర్యలు చేపట్టారు. ఆఫ్రికన్ స్వైన్ ఫీవర్ విస్తరణకు ప్రధాన కారణమైన పందుల నిర్మూలనకు జిల్లాలోని పశు సంవర్ధక శాఖ అధికారులు దృష్టి సారించారు. అందులో భాగంగా ఇప్పటివరకు వెయ్యి పందులను కరెంట్ షాక్ పెట్టి చంపేశారు. ఈ ఏడాది ప్రారంభంలో కూడా ఇతర రాష్ట్రాల్లో ఆఫ్రికన్ స్వైన్ ఫీవర్, ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా విస్తరించింది. దాంతో అసోంలోకి ఆ వ్యాధులు ప్రవేశించకుండా రాష్ట్ర ప్రభుత్వం.. ఇతర రాష్ట్రాల నుంచి పందులు, ఫౌల్ట్రీ చేరవేతపై నిషేధం విధించింది. పరిస్థితి మెరుగుపడిన తర్వాత ఆ నిషేధాన్ని ఎత్తివేసింది. కాగా, ఆఫ్రికన్ స్వైన్ ఫీవర్‌ను కలుగజేసే వైరస్ అస్ఫర్‌విరిడే కుటుంబానికి చెందిన పెద్దదైన డబుల్ స్ట్రాండెడ్ డీఎన్ఏ వైరస్. పందుల ద్వారా వ్యాపించే ఈ వైరస్ వల్ల జంతువుల్లో మరణాల రేటు భారీగా ఉంటుంది.

# ఓ స్వరం మూగబోయింది : ఇస్రో

## - ఆనందంలో ఉన్న వేళ ఇస్రోలో విషాదం

ఢిల్లీ : ఇది దేశానికే చేదు వార్త... ఇస్రో రాకెట్ ప్రయోగాల సమయంలో వాయిస్ ఓవర్ ఇచ్చే స్వరం మూగబోయిందని తెలిసాక అంతులేని విషాదంలో ఇస్రో మునిగిపోయింది. చంద్రయాన్ 3 విజయవంతమైన ఆనందంలో ఉన్న ఈ విషాదం చోటుచేసుకుంది. చంద్రయాన్ 3 ప్రయోగ సమయంలో వాయిస్ ఓవర్ ఇచ్చిన, ఇస్రో శాస్త్రవేత్త ఎన్ వలర్మతి ఇక లేరు. ఇస్రో రాకెట్‌లు నింగిలోకి ఎగిరే సమయంలో 10, 9, 8 అంటూ కౌంట్‌డౌన్ చెప్పే, ఇస్రో శాస్త్రవేత్త వలర్మతి గుండెపోటుతో శనివారం తుదిశ్వాస విడిచారు. చాలా కాలంగా ఇస్రో ప్రయోగించే రాకెట్ ప్రయోగాలన్నింటికి ఆమెనే వాయిస్ ఓవర్ ఇచ్చారు. అలాంటి వలర్మతి గుండెపోటుతో చెన్నైలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మరణించారు. కాగా వలర్మతి చివరగా చంద్రయాన్ 3కి వాయిస్ ఓవర్ ఇచ్చారు. ఇస్రో రాకెట్ ప్రయోగాల సమయంలో వచ్చే లైవ్ స్ట్రీమింగ్‌లో తన గంభీరమైన స్వరంతో వాయిస్ ఓవర్ ఇచ్చే వలర్మతి ప్రేక్షకుల గుండెల్లో నిలిచిపోయారు. అలాంటి వలర్మతి లేరనే వార్త బాధాకరమనే చెప్పుకోవాలి.

కాగా భారతదేశపు మొట్టమొదటి స్వదేశీ రాడార్ ఇమేజింగ్ ఉపగ్రహమైన రీసాట్-1 ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా కూడా వలర్మతి పని చేశారు. 1959లో తమిళనాడులోని అరియలూర్‌లో జన్మించిన వలర్మతి 1984లో ఇస్రోలో చేరారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్



కలాం పేరిట ఏర్పాటు చేసిన పురస్కారాన్ని వలర్మతి మొదటిసారిగా 2015లో అందుకున్నారు.

కాగా వాలర్మతి మృతికి ప్రముఖులంతా సంతాపం తెలుపుతున్నారు. శ్రీహరి కోట నుంచి ఇస్రో భవిష్యత్‌లో ప్రయోగించే మిషన్ల కౌంట్‌డౌన్‌లకు ఇక నుంచి వాలర్మతి మేడమ్ వాయిస్ వినిపించదని ఇస్రో మాజీ డైరెక్టర్ డాక్టర్ పీవీ వెంకటకృష్ణన్ ట్విటర్‌లో ట్వీట్ చేశారు. ఇది ఊహించని మరణం అని, చాలా బాధగా ఉందంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆత్మహత్యలు ఆపేందుకు" దర్వాజ్ పే దస్తక్"

- కోటాలో ఆత్మహత్యల నివారణకు మరో కార్యక్రమం



రాజస్థాన్: కోటాలో విద్యార్థుల బలవన్మరణాలను ఆపేందుకు పోలీసులు "దర్వాజే పె దస్తక్" కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం పేరుతో హాస్టల్ వార్డెన్లు, మెస్ పనివాళ్లు, టిఫిన్ సెంటర్లను ఈ కార్యక్రమంలో భాగం చేయనున్నారు. సాధారణంగా విద్యార్థులు కోచింగ్ తర్వాత ఎక్కువ సమయం హాస్టళ్లలోనే గడుపు తుంటారు. అందుకే ప్రతి హాస్టల్ వార్డెన్ రాత్రి 11గంటల సమయంలో విద్యార్థుల గదుల తలుపులు తట్టి అంతా బాగానే ఉందా..లేదా అని అడిగి తెలుసుకోవాలని వార్డెన్లకు పోలీసులు సూచించారు. విద్యార్థుల్లో ఒత్తిడి, అసాధారణ మైన స్థితి కనిపిస్తే వెంటనే చెప్పాలని వాళ్లను ఆదేశించారు. ఈ మేరకు విద్యార్థులపై కన్నేసి ఉంచేందుకు"దర్వాజే పె దస్తక్" పేరుతో కార్యక్రమాన్ని చేపట్టామని కోటా ఏఎస్పీ చంద్రశేఖర్ ఠాకూర్ తెలియజేశారు. అంతేకాక మెస్‌లకు భోజనం తినడానికి విద్యార్థులు రాకున్నా, తీసుకెళ్లిన టిఫిన్ తినకుండా వెనక్కి ఇచ్చేసినా వెంటనే సమాచారం ఇవ్వాలని ఆయా సెంటర్ల సిబ్బందికి సూచించారు. విద్యార్థుల ఆత్మహత్యలు ఆపేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు కోటా ఏఎస్పీ తెలిపారు. పోటీ పరీక్షల కోచింగ్ సెంటర్లకు ప్రసిద్ధి చెందిన రాజస్థాన్‌లోని కోటా ప్రాంతాంలో వరుసగా ఆత్మహత్య చేసుకున్న ఘటనలు ఆందోళనలు కలిగిస్తున్నాయి. వివిధ ఎంట్రెన్స్ టెస్టులు, పోటీపరీక్షల కోచింగ్ సెంటర్లకు ప్రసిద్ధి చెందిన కోటాలో పొరుగు రాష్ట్రాల నుంచి ఎంతో మంది విద్యార్థులు ఇక్కడకు వచ్చి శిక్షణ పొందుతారు. ఈ ఏడాది దాదాపు 2.5లక్షల మంది అక్కడ శిక్షణ తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే అక్కడ విద్యార్థులు ఆత్మహత్యలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. గతేడాది 15 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్ప డగా ఈ ఏడాది ఇప్పటికే అ సంఖ్య 20 మందికిపైనే ఆత్మహత్యలు చేసుకున్నారు. ఒత్తిడే ఈ ఆత్మహత్యలకు దారితీస్తోందని వాదనలు వినిపిస్తున్నాయి. విద్యార్థుల ఆత్మహత్యలు ఆపేందుకు కోటాలోని ఉన్న వసతి గృహాల్లో కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భవనాల చుట్టూ ఇనుప వలలు పెట్టారు. అలాగే వారు ఉండే గదుల్లో కూడా సీలింగ్ ఫ్యాన్‌లకి బదులుగా స్ప్రింగ్ కాయిల్ ఫ్యాన్లు అమర్చారు. జిల్లా అధికార యంత్రాంగం తో కలిసి వసతి గృహాల యజమానులు ఇలాంటి చర్యలు తీసుకు న్నారు. ఒకవేళ ఎవరైన విద్యార్థి భవనంపై అంతస్తు నుంచి దూకి నా కూడా అతనికి గాయాలు కాకుండా ఉండేందుకు ఆవరణల్లో వలలు కట్టారు. కోటా కోచింగ్ సెంటర్లో ఒత్తిడితో కూడిన జీవితాన్ని గడుపుతున్న విద్యార్థులకు మానసిక ఒత్తిడిని అధిగమించడానికి అక్టోబర్ వరకు అన్ని పరీక్షలను రద్దు చేస్తున్నట్లు కోచింగ్ సెంటర్ యాజమాన్యం తెలిపింది. ఆత్మహత్యల కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు రెండు నెలల పాటు పరీక్షలు నిర్వహించకుండా నిషేధం విధించారు.

## ఇండిగో విమానాన్ని ఢీకొట్టిన పక్షి

- ఎమర్జెన్సీ ల్యాండింగ్‌తో తప్పిన పెనుముప్పు




న్యూఢిల్లీః ఢిల్లీ వెళ్తున్న ఇండిగో విమానం ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లోని బిజు పట్నాయక్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండైంది. విమానంలోని 180 మంది ప్రయాణికులు సురక్షితంగా ఉన్నట్టు విమానాశ్రయ అధికారులు తెలిపారు. ఈ ఉదయం 7.50 గంటల సమయంలో ఇండిగో విమానం భువనేశ్వర్ నుంచి ఢిల్లీకి బయలుదేరింది. 20-25 నిమిషాల తర్వాత విమానాన్ని పక్షి ఢీకొనడంతో సాంకేతిక లోపం ఏర్పడింది.

అప్రమత్తమైన పైలట్ వెంటనే విమానాన్ని వెనక్కి తిప్పి భువనేశ్వర్ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేశాడు. ఇండిగో విమానం 6ఈ-2065లో ఎడమవైపు ఇంజిన్‌లో సాంకేతిక లోపం కారణంగా విమానం తిరిగి భువనేశ్వర్‌లో ల్యాండ్ అయినట్టు ఇండిగో వర్గాలు తెలిపాయి. విమానం ల్యాండ్ అయిన వెంటనే ప్రయాణికులను కిందికి దింపారు. వారిని మరో విమానంలో ఢిల్లీకి తరలించే అవకాశం ఉందని తెలుస్తోంది. ల్యాండ్ అయిన విమానం ఈ రోజంతా భువనేశ్వర్‌లోనే ఉండే అవకాశం ఉందని సమాచారం. ప్రమాదాన్ని గుర్తించిన వెంటనే విమానాన్ని వెనక్కి తిప్పి సురక్షితంగా ల్యాండ్ చేసిన పైలట్‌పై ప్రశంసలు కురుస్తున్నాయి.

# సురక్షితంగా భూమికి చేరిన నలుగురు వ్యోమగాములు

దాదాపు అరు నెలల అంతరిక్ష యాత్రను ముగించుకొని నలుగురు వ్యోమగాములు సురక్షితంగా స్ప్లాష్ డౌన్ విధానంలో శనివారం ఫ్లోరిడా తీరానికి చేరువలో అట్లాంటిక్ మహా సముద్రంలో క్యాప్సూల్ సురక్షితంగా దిగారు. ఇందుకోసం స్పేస్ ఎక్స్కు చెందిన క్రూడ్రాగన్ క్యాప్సుల్ను వినియోగించారు. నాసా-స్పేస్ ఎక్స్ సంయుక్తంగా నిర్వహించిన క్రూ-6 మిషన్లో వీరు పనిచేశారు.



వీరు స్పేస్ స్టేషన్ నుంచి 13 అడుగుల వెడల్పైన క్రూడ్రాగన్ వెహికల్లోకి ఆదివారం ప్రవేశించారు. దాదాపు ఒక రోజు భూకక్ష్యలో తిరిగి ఫ్లోరిడాలోని జాక్సన్విల్లే సముద్ర తీరం వద్ద ల్యాండ్ సైట్ సమీపంలోకి చేరుకొన్నారు. అర్ధరాత్రి తర్వాత వారి క్యాప్సుల్ సముద్రజలాలపై దిగింది. ఈ ప్రయాణంలో క్రూడ్రాగన్ క్యాప్సుల్ ఒక దశలో గంటకు 27,000 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించింది. ఇది భూ వాతావరణంలోకి ప్రవేశించిన తర్వాత దాదాపు 1900 డిగ్రీల వద్దకు దీని బాహ్య ఉష్ణోగ్రత చేరుకొంది. అనంతరం దీనికి అమర్చిన ప్యారాచూట్లు విచ్చుకోవడంతో వేగం నెమ్మదించి మెల్లగా సముద్రంలో పడింది. దీనిని డ్రాగన్స్ నెస్ట్ అనే ప్రత్యేకమైన బోట్లోకి ఎక్కించారు. అక్కడే వ్యోమగాములకు అన్ని పరీక్షలు నిర్వహించారు. తాజాగా నేలపైకి చేరి! వ్యోమగాముల్లో అమెరికాకు చెందిన ఇద్దరు వ్యోమగాములు ఉన్నారు. వీరితో పాటు రష్యాకు కాస్మోనాట్ ఆండ్రీ ఫెడ్యావ్, యూఏఈకి చెందిన రెండో ఆస్ట్రోనాట్ సుల్తాన్ అల్నేయాడి కూడా ఉన్నారు. ఈ బృందం మార్చి నుంచి ఆరు నెలల పాటు అంతర్జాతీయ స్పేస్ స్టేషన్ పరిశోధనలు నిర్వహించింది. అనంతరం క్రూ-7 బృందం ఆగస్టు 27న అంతర్జాతీయ స్పేస్ స్టేషన్కు చేరుకొంది. దీంతో అక్కడి పరిశోధనలను వారికి అప్పగించి వీరు తిరుగుముఖం పట్టారు. వీరు తమ ఆరు నెలల కాలంలో దాదాపు 200కు పైగా సైన్స్ అండ్ టెక్ ప్రాజెక్టులను చేపట్టారు.

## ఇరాక్‌లో బస్సు బోల్తా..

### 18 మంది మృతి



ఇరాక్‌లో ఓ బస్సు బోల్తా పడిన ఘటనలో 18 మంది మృతి చెందారు. వీరు షియా యాత్రికులు అని వెల్లడైంది. యాత్రికులతో ఇరాక్ కర్బలా పట్టణానికి వెళ్లుతుండగా బస్సు అదుపు తప్పింది. బలాద్ పట్టణం వద్ద ప్రమాదం జరిగింది. ఇరాన్, గల్ఫ్ దేశాలు, ఇరాక్‌లోని మారుమూల ప్రాంతాల నుంచి లక్షలాదిగా ఏటా జరిగే అర్బెయిన్ యాత్రకు వెళ్లుతారు. ఎక్కువ మంది కర్బలాకు కాలినడకనే వెళ్లుతారు. ఆచారాల ప్రకారం వివిధ క్రతువులు నిర్వహిస్తారు. బస్సు ప్రమాద మృతులలో 15 మంది మగవారు, ముగ్గురు మహిళలు ఉన్నారని స్థానిక అధికారులు తెలిపారు. కర్బలాకు ఇరాన్ యాత్రికులు వచ్చే ప్రవేశ ఏర్పాట్లను ఇరాక్ ప్రధాని మెహమ్మద్ ఇయా అల్ సూడాని స్వయంగా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

## ఉక్రెయిన్ రక్షణ మంత్రిపై వేటు



రష్యాతో జరుగుతున్న యుద్ధం కీలకమైన ఎదురు దాడి దశలో ఉండగా.. ఉక్రెయిన్ రక్షణ మంత్రి ఒలెక్సీ రెజ్నికోవ్ను పదవి నుంచి తొలగించారు. ఈ విషయాన్ని ఆ దేశాధ్యక్షుడు జెలెన్స్కీ స్వయంగా ప్రకటించారు. రష్యా యుద్ధం మొదలు పెట్టడానికి ముందు 2022లో రెజ్నికోవ్ బాధ్యతలు చేపట్టారు. తాజాగా రెజ్నికోవ్ స్థానంలో ఉక్రెయిన్ స్టేట్ ఫండ్ను నిర్వహి స్తున్న రెస్టెమ్ ఉమెరోవక్కు ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా జెలెన్స్కీ మాట్లాడుతూ.. "రక్షణ మంత్రిత్వ శాఖ సరికొత్త విధానాన్ని అనుసరిస్తుందని.. సమాజం, సైన్యం ఒక్క టీగా కలిసి పనిచేస్తాయని నేను నమ్ముతున్నాను" అని పేర్కొన్నారు.

తాజాగా రెజ్నికోవ్ యూకేలో ఉక్రెయిన్ దౌత్యాధికారిగా బాధ్యతలు స్వీకరించవచ్చని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఆయనకు అక్కడ రాజకీయ నాయకత్వంతో బలమైన సంబంధాలున్నాయి. వాస్తవానికి తనను పదవి నుంచి తప్పిస్తారని రెజ్నికోవ్కు ముందే సమాచారం ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన గత వారం ఓ సమావేశంలో మాట్లాడుతూ జెలెన్స్కీ ఏదైనా సరికొత్త బాధ్యతలు అప్పగిస్తే చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు.

జెలెన్స్కీ నిర్ణయం ఉక్రెయిన్ ఎదురుదాడిపై పెద్దగా ప్రభావం చూపకపోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఉక్రెయిన్లో భారీ స్థాయిలో అవినీతి వ్యతిరేక చర్యలు చేపడుతున్న సమయంలో రక్షణ మంత్రిపై వేటు పడటం గమనార్హం. ఉక్రెయిన్ నాటో, ఐరోపా సమాఖ్య వంటి వాటిల్లో చేరేందుకు అవినీతి నిర్మూలన చర్యలు తప్పనిసరి. ప్రస్తుతం ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ విడుదల చేసిన సూచీలో ఉక్రెయిన్ మొత్తం 180 దేశాల్లో 116వ స్థానంలో ఉంది. ఈ నేపథ్యంలో తన స్థానం రుగుపర్చుకోవడానికి చర్యలు చేపట్టింది. రక్షణ మంత్రి రెజ్నికోవ్పై నేరుగా అవినీతి ఆరోపణలు లేకపోయినా.. ఆయన శాఖలో పలు కుంభకోణాలు బయటపడ్డాయి. చాలా వరకు ఆయుధ కొనుగోళ్లకు సంబంధించినవే వీటిల్లో ఉన్నాయి.

## జీ20 సదస్సుకు జిన్‌పింగ్ హాజరుకావడం లేదు.. చైనా విదేశాంగ్ శాఖ

చైనా: భారత్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోన్న జీ20 సదస్సుకు చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ హాజరు కావడం లేదు. ఈ విషయాన్ని సోమవారం చైనా విదేశాంగ శాఖ ధ్రువీకరించింది. ఆయన స్థానంలో ప్రధాని లీ చియాంగ్ భారత్ వస్తున్నారు. 'భారత ప్రభుత్వం ఆహ్వానం మేరకు సెప్టెంబర్ 9,10 తేదీల్లో దిల్లీలో జరిగే జీ20 శిఖరాగ్ర సదస్సులో ప్రధాని లీ చియాంగ్ పాల్గొంటారు. చైనా బృందానికి ఆయన నాయకత్వం వహిస్తారు అని చైనా విదేశాంగ ప్రతినిధి మావో నింగ్ మీడియాకు వెల్లడించారు. 2020 జూన్లో తూర్పు లద్దాఖ్లోని గల్వాన్ లోయలో భారత్, చైనా సైనికులు ఘర్షణ పడ్డారు. ఈ ఘటనలో 20 మంది భారత జవాన్లు



అమరులయ్యారు. ఈ ఘటనతో చైనా, భారత్ మధ్య ఉద్రిక్తతలు పెరిగిపోయాయి.

తాజాగా భారత్ ఒకవైపు జీ20 సదస్సుకు ఏర్పాట్లు చేస్తుంటే.. చైనా సరికొత్త మ్యాప్తో వివాదం మొదలుపెట్టింది. సరిహద్దుల్లోని వివాదాస్పద ప్రాంతాలతో పాటు అరుణాచల్ ప్రదేశ్, అక్సాయ్ చిన్, తైవాన్, దక్షిణ చైనా సముద్రాలను తమ దేశంలోని భూభాగాలుగా అందులో పేర్కొంది. దీనిపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పరిణామాల మధ్య ఆయన భారత్ రావడం లేదు. ఇదిలా ఉంటే.. ప్రపంచ నేతలు నిత్యం బిజీ షెడ్యూల్లో ఉంటారని, వారు ప్రతి సంవత్సరం జరిగే ప్రతి సదస్సుకు హాజరుకావడం సాధ్యం కాదని సంబంధిత అధికారులు అభిప్రాయపడ్డారు. అలాగే ఈ పరిణామాలు అతిథ్య దేశంపై ఎలాంటి ప్రభావం చూపవని పేర్కొన్నాయి.

## జీ20పై జిన్‌పింగ్ నిర్ణయం నిరాశపరిచింది: జోబైడెన్



జీ20కి హాజరుకాకూడదని చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ తీసుకున్న నిర్ణయంపై అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ నిరాశ వ్యక్తం చేశారు. ఈ వారంలో జరగనున్న సదస్సుకు తన ప్రతినిధిగా చైనా ప్రీమియర్ లి కియాంగ్ను పంపాలని జిన్పింగ్ నిర్ణయించు కున్న సంగతి తెలిసిందే. ఈ పరిణామాలపై తాజాగా డేలావేర్ రిపోర్టర్లు అడిగిన ప్రశ్నకు బైడెన్ స్పందిస్తూ.. "నేను నిరుత్సాహానికి గురయ్యాను.. కానీ, నేను ఆయనను కలిసేందుకు వెళుతున్నాను" అని ముక్తసరిగా పేర్కొన్నారు. కానీ, వీరి సమావేశం ఎక్కడ జరుగుతుందనే సమాచారం మాత్రం వెల్లడించలేదు. ఈ ఏడాది సెప్టెంబర్ 7-10 మధ్యలో బైడెన్ జీ20 సదస్సు పర్యటన జరుగుతుంది. అనంతరం వియత్నాంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలపై బైడెన్ స్పందిస్తూ.. ఆయా దేశాలతో మరింత సమన్వయం చేసుకోవాల్సి ఉందన్నారు. అదే సమయంలో భారత్, వియత్నాం కూడా అమెరికాతో సంబంధాలను బలపర్చుకోవడానికి ఆసక్తి చూపుతున్నాయన్నారు. వాస్తవానికి గతంలో తాను భారత్ వెళతానని జిన్పింగ్ వెల్లడించారు. కానీ, గురువారం చైనా విదేశాంగ శాఖ నిర్వహించిన సాధారణ ప్రెస్మీట్ లో ఈ పర్యటనపై విలేకర్లు ప్రశ్నించగా.. కచ్చితంగా అధికారులు చెప్పలేకపోయారు. అదే సమయంలో జిన్ పింగ్ ఈ ఏడాది జీ20కి హాజరుకాకూడదని నిర్ణయించుకున్నట్లు పత్రికల్లో కథనాలు వచ్చాయి. భారత్-చైనా సంబంధాలు బాగా ఇబ్బందికర పరిస్థితిలో ఉన్న సమయంలో జిన్పింగ్ గైర్హాజరు.. పరిస్థితిని మరింత దిగజారుస్తుంది. గత వారం చైనా సరికొత్త మ్యాప్ జారీ చేయడం ఇరు దేశాల మధ్య మరో వివాదాన్ని రాజేసింది. బైడెన్-జిన్ పింగ్ గతేడాది బాలిలో జరిగిన సదస్సులో భేటీ అయ్యారు. వీరు ఈ ఏడాది నవంబర్ లో కూడా భేటీ అయ్యే అవకాశాలున్నాయి. ఆ నెలలో శాన్ఫ్రాన్సిస్కోలో ఆసియా-పసిఫిక్ ఎకనామిక్ కోపరేషన్ సదస్సు నిర్వహించనున్నారు. ఈ భేటీకి జిన్ పింగ్ హాజరయ్యే అవకాశం ఉంది.

## బురద ఎడారి నుంచి బయటపడేందుకు వేల మంది నరకయాతన



అమెరికా: నెవాడలో బురద మయంగా మారిన బ్లాక్ రాక్ ఎడారి నుంచి బయటపడేందుకు వేల మంది నరకయాతన పడుతూ నడుస్తున్నారు. బ్లాక్ రాక్ ఎడారిలో బర్నింగ్ మ్యాన్ ఫెస్టివల్ ప్రత్యేకంగా నిలుస్తుంది. అసలే పర్యటనలు అంటే మోజుపడే.. వారాం తాలను బాగా ఎంజాయ్ చేయాలని తపించే అమెరికన్లకు ఇదో టూరిస్ట్ స్పాట్. ఇలానే కొందరు గత వారం తంలో బ్లాక్ రాక్ ఎడారికి వచ్చారు. వర్షం కురవదని అనుకున్నారు. వారి అంచనాలను తలకిందులు చేస్తూ వాన ముంచెత్తింది. ఆ దెబ్బకు ఎడారి బురద మయంగా మారిపోయింది. ఇక్కడ చిక్కుకుపోయి ఇబ్బంది పడిన వారిలో హాలీవుడ్ కమేడియన్ క్రిస్, డీజే డిప్లో వంటి ప్రముఖులు కూడా ఉన్నారు. వీరు దాదాపు నాలుగు గంటల పాటు బురదలో నడిచారు. చివరికి ఓ అభిమాని వీరిని తన పికప్ ట్రక్ ఎక్కించుకునేందుకు ముందుకు రావడంతో బయటపడ్డారు. ఈ విష యాన్ని డీజే డిప్లో తన ఇన్స్టాలో పంచుకొన్నారు. ఎడారిలో జరిగే ఫెస్టివల్‌కీ.. ఏకంగా 70 వేల మందిపైగా హాజరయ్యారట. వీరంతా అకాల వర్షంతో బురదలో చిక్కుకుపోయారు. ప్రస్తుతం బ్లాక్రాక్ ఎడారిలోని బురదపై ప్రయాణించేందుకు వాహనాలను అనుమతించడంలేదు. దీంతో కొందరు మాత్రం సుమారు 6 మైళ్లు బురదలోనే నడుచు కుంటూ ప్రయాణించేందుకు సిద్ధపడ్డారు. బ్లాక్ రాక్ ఎడారి బురదలో వేల మంది చిక్కుకు పోయిన విషయాన్ని ఆదివారం అధికారులు దేశాధ్యక్షుడు జోబైడెన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని శ్వేత సౌధం కూడా ధ్రువీకరించింది. ఆయన కార్యవర్గం స్థానిక అధికారులతో కలిసి పరిస్థితిని పర్యవేక్షిస్తోంది. బర్నింగ్ మ్యాన్ నిర్వాహకుల సూచనలను అనుసరించి అక్కడే ఉండిపోయిన వారికి సెల్ఫోన్, వైఫై సౌకర్యాలను అందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. నడుచుకుంటూ బయటపడేందుకు ప్రయత్నిస్తున్న వారిని ఎక్కించుకోవడానికి



కొన్ని బస్సులను నెవాడ సమీపంలోని గెర్లాచ్ వద్ద సిద్ధంగా ఉంచారు. వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు నెలకొంటే స్పందించేందుకు వీలుగా వీలైనన్ని ఫోర్-వీల్ డ్రైవ్ వాహనాలను, ఆల్ టెర్రైన్ టైర్లను సిద్ధంగా ఉంచాలని నిర్వాహకులు కోరారు. బర్నింగ్ మ్యాన్ ఫెస్టివల్ ప్రతిఏటా బ్లాక్ రాక్ ఎడారిలో జరుగుతుంది. ఈ ఫెస్టివల్ చివరి రోజున భారీ మనిషిబొమ్మను దహనం చేస్తారు. ఈ వేడుకకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరవుతారు. ఈ ఏడాది ఇన్ని ఇబ్బందులున్నా.. నేటి రాత్రి వాతావరణం అనుకూలిస్తే మనిషి బొమ్మను దహనం చేసే అవకాశం ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు. సోమవారం ఎండ వస్తే పరిస్థితి కొంచెం మెరుగుపడవచ్చని భావిస్తున్నారు.

# లెగ్గు బాబు.. లెగ్గు!!

లండన్‌కు బయలుదేరి వెళ్లిన సీఎం జగన్ దంపతులు

3 Sep, 2023 05:48 IST | Sakshi



ఎట్టకేలకు వానలు!

3 Sep, 2023 05:14 IST | Sakshi



## ఇక్కడ లెగ్గు తీసాడు... వర్షాలు పడుతున్నాయి




Yahoo Sport UK

London weather forecast: Heatwave predicted this week as mercury set to hit 30 degrees

London is set to reach a sizzling 30 degrees this week, as several days of warm weather hits the capital following a largely wet and mild...

2 hours ago

ES Evening Standard

London to swelter in 30C-plus temperatures this week as schools go back

emperatures in London are set to reach a sweltering 30C this week - as a heatwave sweeps the UK just as pupils return to classrooms for the...

5 hours ago

The Guardian

Heatwave set to arrive in UK next week after wet summer

The great British summer could finally be upon us next week with temperatures possibly reaching 30C for the first time since early July,...

## అక్కడ లెగ్గు పెట్టాడు... రికార్డు స్థాయిలో ఎండలు